# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
## LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

★★★

బుధవారం, 15 ఫిబ్రవరి, 2001

వాల్యూం -- I నంబరు -- 1

శకసంవత్సరము - 1922, మాఘం - 26

WEDNESDAY, THE 15TH FEBRUARY,2001
VOL-- I -- NO. 1
26 - Magh , 1922 - S.E.

★★★

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము ః మొదటి రోజు )
## బుధవారము, 15 ఫిబ్రవరి, 2001

సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

విషయ సూచిక

1. సంతాప ప్రతిపాదనలు

   1. గుజరాత్‌లో సంభవించిన పెను భూకంప కారణంగా జరిగిన భారీ విధ్వంసం, అపార ప్రాణ, ఆస్తినష్టం పట్ల సంతాపము.

   2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ బిజి వేముల వీరారెడ్డి మృతిపట్ల సంతాపము.

3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ పిడతల విజయ కుమార్ రెడ్డి మృతిపట్ల సంతాపము.

888

మేడమ్ స్పీకర్:- ముందుగా గుజరాత్‌లో సంభవించిన విపత్తు మీద ముఖ్యమంత్రిగారు తీర్మానం ప్రవేశపెడతారు. తరువాత కండొలెన్సెస్ తీసుకుందాము.

## సంతాప ప్రతిపాదనలు

**1. గుజరాత్‌లో సంభవించిన పెను భూకంపం కారణంగా జరిగిన భారీ విధ్వంసం, అపార ప్రాణ, ఆస్తినష్టం పట్ల సంతాపము.**

SRI N. CHANDRABABU NAIDU: Madam, I beg to move:

"That this House expresses its profound grief over the massive devastation and immense loss of life and property caused by the earth-quake of unprecedented magnitude that shook

Gujarat on 26th January, 2001 and conveys its heart-felt sympathy to the members of the bereaved families."

MADAM SPEAKER: Motion moved.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, జనవరి 26వ తేదిన ఉదయం 8.46 నిమిషములకు ముప్పై సెకన్ల నుండి రెండు నిమిషాల పాటు తీవ్ర భూకంపం రావడం జరిగింది. అది కూడా రిపబ్లిక్ డే నాడు రావడం జరిగింది. జాతి మొత్తం రిపబ్లిక్ డే జరుపుకుంటూ ఆనందంగా ఉండే సమయంలో ఈ భూకంపం వచ్చి ప్రజలందరిని ఒకేసారి దిగ్భ్రాంతికి, బాధలకు గురిచేసింది. ఒక్క గుజరాత్ రాష్ట్రంలోనే కాకుండా దేశమంతటా కూడా విజయవాడ, చెన్నై ఇంకా మిగిలిన కొన్ని నగరాలలో కూడా భూమి కంపించడం జరిగింది. ఆ విధంగా ఒక భయంకర వాతావరణాన్ని క్రియేట్ చేసి రెండు నిమిషాలలోనే ఎంత విషాదాన్ని మిగల్చాలో అంత విషాదాన్ని మిగిల్చిందని నేను మీకు తెలియచేసుకుంటున్నాను. ఈ రోజు కళ్ళ ముందరే ఇళ్లకు ఇళ్లు, నగరాలకు నగరాలన్నీ డివాస్టేట్ అయ్యాయి. ఆ విధంగా గ్రామాలు, సిటీలు ఏవి కూడా కనిపించకుండా పోయిన పరిస్థితి వచ్చింది. అడ్మినిస్ట్రేషన్ చూడవలసిన వ్యక్తులు చనిపోవడంతోను, ఆఫీసులు కూలిపోవడంతోను ఎలాంటి మెకానిజం లేకుండా, మిషనరీ లేకుండా కొంత కాలం వరకు ఏమి చేయవలెనో అర్థం కాని పరిస్థితి అక్కడ నెలకొని వుండినదని తెలియజేసుకుంటున్నాను. మనకు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇంత పెద్ద ఎత్తున డివాస్టేట్ జరగడం ఇది మొదటిసారి. అదే మాదిరిగా ఎన్నో గ్రామాలు నష్టపోయాయి. ఆ రోజున ఈ విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రియాక్ట్ అయింది. ఎందుకంటే విజయవాడ, చెన్నై మొదలగు చోట్ల భూమి కంపించడం ఇవన్నీ చూసిన తరువాత చాలా పెద్ద ఎత్తున నష్టం జరిగివుంటుంది కాబట్టి ఒక్క రాష్ట్ర ప్రభుత్వమే చేయలేదు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం అనుకుంటే తప్ప ఇది సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో ఇమీడియట్‌గా రెస్పాండ్ అయ్యాము. హైదరాబాదు నుంచి మొట్టమొదటిసారిగా టీమును, హామ్ రేడియో వ్యవస్థ, ఆ సెట్లతో వాలంటరీస్ వెళ్లడం, అదే మాదిరిగా ఒక ఐ.జీని, మరియు ఎ.డి.జి.పి.ని , రిలీఫ్ కమీషనర్‌ను పంపించాము. ఆ విధంగాఎక్విప్‌మెంట్ తీసుకుని స్పెషల్ ఫ్లయిట్‌లో అక్కడ ల్యాండ్ అయింది మొట్టమొదట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే. బుజ్, గాంధీనగర్, బచావ్ పట్టణాలలో మన రాష్ట్ర పోలీసులు కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసి , హైదరాబాదు మరియు దేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాలకు సమర్థవంతంగా కమ్యూనికేషన్స్ అందించడం జరుగుతోంది. ఇంత పెద్ద ఎత్తున నష్టం జరిగిందనే ఉద్దేశ్యంతో ప్రప్రథమంగా రు. 5 కోట్లు విరాళం స్వయంగా మన ప్రభుత్వ అధికారులు గుజరాత్ ముఖ్యమంత్రిగారికి అందజేయడం జరిగింది. ఇంతేగాకుండా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులందరు ముందుకు వచ్చి ఒక రోజు వేతనాన్ని విరాళంగా ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, అదే మాదిరిగా అన్ని రాజకీయ పార్టీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. అదే మాదిరిగా తెలుగుదేశం పార్టీ తరపున ఎం.పి. ఫండ్స్ నుంచి రు.10,00,000 లు, 41 మంది వుంటే రు. 4 ,10,00,000 లు అనౌన్స్ చేశామని తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా టిటిడి కానీ ఎండోమెంట్స్ కానీ ఒక కోటి రూపాయలు విరాళంగా ప్రకటించింది. రాష్ట్రంలోని ప్రజానీకం కూడా స్పందించి ఇంతవరకు మూడు కోట్ల రూపాయల వరకు విరాళం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కూడా చాలా మంది విరాళాలు ఇస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన పరికరాలు, వస్తువులు, బట్టలు, మందులు సికింద్రాబాద్ స్టేషన్‌నుంచి ట్రెయిన్స్‌లో నేరుగా అక్కడ.కు వెడుతున్నాయి. ప్రభుత్వోద్యోగులు కానీ, వాలంటరీ ఆర్గనైజేషన్స్ కానీ, అదే మాదిరిగా కొంత మంది కార్యకర్తలు కానీ అక్కడకు వెళ్లి పని చేస్తున్నారు. అదే మాదిరిగా ఇటీవల సత్యసాయిబాబాగారు కూడా 20 లారీలలో మందులు ఇతర మెటీరియల్ పంపించడం జరిగింది. అంజార్, రాజ్‌కోట్, పటోదరా, సురేందర్ నగర్, సూరత్, పోర్‌బందర్, జామ్‌నగర్, బనాస్‌కాంత్, పటన్, పామన్, నవ్‌సారీ, జునాగడ్, భావనగర్ ఈ విధంగా ఎన్నో పట్టణాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆ విధంగా 25 జిల్లాలలో 17 జిల్లాలకు ఈ ఎఫెక్ట్ జరిగింది. వేలాది మంది ప్రాణాలను పోగొట్టుకున్నారు. శిథిలాల క్రింద ఇరుక్కుని కాళ్లు, చేతులు తెగిపోయి, చనిపోయిన వారు మూడు, నాలుగు రోజుల వరకు బయటకు రాకుండా అక్కడి ప్రజలు అవస్థలు పడిన సంఘటనలు మనం టివిలలోను, మీడియాల ద్వారా చూసాము. చిన్న పిల్లలు కూడా శిథిలాల్లో చిక్కుకుపోయిన ఘటనలు కూడా చూశాము. ఇది ఎంత

భయంకరమైన వాతావరణమో చెప్పడానికి కూడా సాధ్యం కాని పరిస్థితి. పంపించిన మెటీరియల్ కూడా అందుబాటులో లేని పరిస్థితి వచ్చింది. డాక్టర్సను పంపించినా వారు ఎక్కడ వుండవలెనో అర్థం గాకుండా ట్రీట్‌మెంట్ ఇవ్వలేని పరిస్థితి వచ్చింది. ఇళ్లు కోల్పోయిన వారు టెంట్లు సమకూరేవరకు చలిలో రోడ్ల మీద చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇలాంటి సందర్భంలో దేశంలోని, ప్రపంచంలోని ప్రతి ఒక్కరు మానవతా ధృక్పదంతో స్పందించవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఆ విధంగా స్పందించి తోటి మానవుడిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నేను తెలియజేసుకుంటున్నాను. కొన్ని, కొన్ని కుటుంబాలలోని సభ్యులందరు చని పోయారు. కొన్ని, కొన్ని గ్రామాలలో ఒక్కరు కూడా మిగలకుండా పోయిన సందర్భాలు వున్నాయి. బ్రతికి వున్న కొద్ది మంది కూడా ఆ భయంకరమైన వాతావరణాన్ని చూసి తిరిగి రికూప్ గాకుండా సైకలాజికల్‌గా దెబ్బతినే పరిస్థితికి వచ్చారు. అలాంటి వ్యక్తులను ఆదుకోవడం మనందరి బాధ్యత . అందుకని ఈ కార్యక్రమాన్ని మానవతా ధృక్పదంతో ప్రతి ఒక్కరు వారి, వారి కార్యక్రమంగా భావించి సాటి మానవుడిని ఆదుకోవడంలో ముందుండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ భూకంపంలో సర్వస్వాన్ని పోగొట్టుకున్న వారు తిరిగి మనుషులుగా నిలబడడం కోసం మన దేశంలోనే గాకుండా విదేశాలలో వుండే ఎన్.ఆర్.ఐ.లు కానీ, ముఖ్యంగా తెలుగు వారు ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కొన్ని, కొన్ని కుటుంబాలలో పూర్తిగా మనుషులు చని పోయి, వారి బంధువులు కుడా లేకుండా పోయిన పరిస్థితి వున్నది. అక్కడ మిగిలి వున్న వారికి మనశ్శాంతి కలగాలని, చని పోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని , అదే మాదిరిగా చని పోయిన వారి బంధువులు ఎవ్వరైతే వున్నారో వారికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా అందరు బలపరచాలని మరొకసారి తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

SRI K.R. SURESH REDDY (Balakonda): Madam Speaker, our Party fully supports the Condolence Motion moved by the Hon'ble Chief Minister in expressing profound grief over the tragedy which occurred in Gujarat. We have seen on Republic Day the Nature's fury which shook Gujarat. There is unprecedented loss of life and property. No words could express the sorrow and tragedy which occurred. At this point of time, apart from expressing our condolences, we should also reiterate and extend our support to the people suffering there. People have awakened and the Governments also have awakened. We take this opportunity for thanking the Government of Andhra Pradesh for extending the timely help to the people in Gujarat. On behalf of the Congress Party, we, the State Congress extended the relief of an amount of Rs.10.00 lakhs and each Member has also contributed Rs.5,000/- as token of relief to the people of Gujarat.

Today we have to learn from the tragic incident of Gujarat which is unprecedented. It is time when the Country stands united to give strength to the people there. As part of this, many organisations have come forward. We have also joined them. A lot of interest is taken from our Party. The Andhra Pradesh Youth Congress has taken active part in extending full co-operation. The Rajiv Gandhi Foundation is also working in full strength.

What has happened in Gujarat should be an eye-opener to all of us. There is a lot of rules which needs to be looked into especially the rules concerning the issues like Disaster Management, more so where there is density of population.

Once again, I, on behalf of our Party, express my deep grief and support the Condolence Motion moved by the Hon'ble Chief Minister.

ఉ. 8-40

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాన్ని మా పార్టీ తరపున సంపూర్ణంగా ఏకగ్రీవంగా బలపరుస్తున్నాము. భారతదేశం మొత్తం రిపబ్లిక్ డే పండగ జరుపుకుంటున్న సందర్భంలో ప్రపంచంలోనే అతి పెద్దదైన భూకంపం గుజరాత్‌లో రావడం, అక్కడున్న వ్యవస్థ అంతా దెబ్బతినడం , ఏమి జరిగిందో తెలియని

పరిస్థితి నెలకొనడంతో మొత్తం భారతదేశంలో వున్న వారినే గాకుండా, మొత్తం ప్రపంచంలో వున్న వారిని కూడా దిగ్భ్రాంతితో బాధకు గురి చేసింది. అక్కడ బిల్డింగ్స్ కూలి పోవడం వలన, ఆఫీసులు కూలిపోవడం వలన కమ్యూనికేషన్స్ దెబ్బతినడం వలన ఎక్కడ ఏమి జరిగిందనేది కూడా తెలియని పరిస్థితి నెలకొన్నది. ఆఫీసర్స్ వాళ్ల కుటుంబ సభ్యులు మరణించినా కూడా డ్యూటీనే ప్రధానంగా పెట్టుకుని రోజుల తరబడి ఇంటి వైపు పోకుండా పని చేసిన వాళ్లందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బయట నుంచి కూడా స్వచ్ఛంధ సంస్థలు అక్కడకు వెళ్లి శవాలను వెలికి తీయడం, శిథిలాలను తొలగించడం, గాయపడిన వారిని హాస్పటల్స్‌కు తీసుకువెళ్లడం మున్నగు కార్యక్రమాలలో ఇన్వాల్వ్ అయ్యాయి. అనేక మంది డాక్టర్స్ కూడా అక్కడకు వెళ్లారు. ఇన్సిడెంట్ జరిగిన తరువాత ఇక్కడి నుచి ఫోన్ చేసి ఏమయినా అవసరం వున్నదా అని అడిగితే తిండి, మెటీరియల్ అవసరం లేదు, డాక్టర్స్ , టెంట్స్ కావాలి, టెంట్స్ షార్టేజ్ వున్నది అన్నారు. ఆర్తొపెడిక్ డాక్టర్స్ అవసరం అంటే భారతీయ జనతా పార్టీ స్పందించి వెంటనే పంపించడం జరిగింది. అదే రకంగా భారతీయ జనతా పార్టీ మన రాష్ట్రం నుంచి రు. 50,000 విరాళం ఇస్తామని చెప్పడం జరిగింది. అందులో రు. 25,000 లు ఇప్పటికే పంపించడం జరిగింది. బిజెపి లెజిస్లేచర్ పార్టీ తరపున ఒక నెల వేతనాన్ని బాధితులకు ఇవ్వాలని నిర్ణయం తీసుకుని ఆ రకంగా చెప్పడం జరిగింది. ఈ రోజు మిగతా నేచురల్ కెలామిటీస్ అన్నిటిని , ముఖ్యంగా తుఫాను, మిగతా విషయాలను మనం ముందే గుర్తించగలుగుతున్నాము కానీ భూకంపం విషయంలో ముందే గుర్తించగలిగే సైన్స్‌కు మనం ఎదగలేదు. ఆ దశలో డెవలప్ కావలసిన అవసరం ప్రపంచంలోని సైంటిస్టులందరి మీద వున్నదని, ఆ దశలో ముందుకు పోవాలని నేను ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. మన దగ్గర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిటీలు సైక్లోన్ విషయంలో రిహార్శల్స్ వేయడం, వర్క్అవుట్ చేయడం జరుగుతున్నది కానీ ఈ రకమైన భూకంపాల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎటువంటి యంత్రాంగం లేదు. ఈ రోజు గుజరాత్‌లో జరిగిన భూకంపం ద్వారా మనం నేర్చుకోవలసిన విషయాలు కొన్ని వున్నాయి. పర్టిక్యులర్‌గా బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ మరియు హైరైజ్డ్ బిల్డింగ్స్ విషయంలో ఎక్కడయితే నార్మ్స్ పాటించలేదో, ఎక్కడైతే నాసిరకం మెటీరియల్ వాడారో అక్కడ ఈ నష్టం అపారంగా వున్నదనేది అర్థం అవుతున్నది కాబట్టి సైక్లోన్ విషయంలో ఎలా ముందు జాగ్రత్తలు తీసుకుంటామో అలాగే భూకంపాల విషయంలోకూడా ప్రభుత్వం జాగ్రత్త పడాలని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలోని ప్రజలందరు మానవతా ధృక్పదంతో స్పంధించి గుజరాత్ భూకంప బాధితులకు సహాయ పడవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు అక్కడ చనిపోయిన కుటుంబ సభ్యుల యొక్క బంధువులకు, పని చేసే ఆఫీసర్లకు భగవంతుడు మనో స్థైర్యాన్ని కలిగించాలని, బాధితులకు బిజెపి తరపున సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్):-అధ్యక్షా, దేశమంతా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో రెప్పపాటులో గుజరాత్‌లో వేలాదిమంది ప్రాణాలు కోల్పోవడం, కోట్లాది ఆస్తి నష్టానికి గురి అయిన బాధితులకు మన ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈ భూకంపం వలన గుజరాత్ రాష్ట్రంలో సుమారుగా 25 వేల కోట్ల రూపాయల విలువగల ఆస్తి నష్టం అయిందని, కోలుకోలేని దెబ్బ తగిలిందని వస్తున్న వార్తలు, దానిని ఆదుకోవడం కోసం మానవతా దృక్పథంతో అందరు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా వున్నది. అందుకోసం భూకంపం రాగానే స్పందించి మా సిపిఐఎం పార్టీ రాష్ట్ర పార్టీ పక్షాన లక్ష రూపాయల విరాళం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా విరాళాలు సేకరించి పంపించాము. దానిని ఆదుకోవడం కోసం ఒక బృందాన్ని కూడా గుజరాత్ రాష్ట్రానికి పంపించి మా వైపు నుంచి సహాయ కార్యక్రమాలలో పార్టిసిపేట్ చేశాము. ఏది ఏమైనప్పటికి శాస్త్రం ఎంతో ముందు వున్నది. శాస్త్ర విజ్ఞానం దాదాపుగా మనుషులందరికి అందించే తరుణంలో ప్రకృతి వైపరీత్యాలు కొన్ని ఊహించని రీతిలో ఇంత దారుణం జరిగిపోయింది.

ఉ.8.50

అయినా వీటన్నింటిని ఎదుర్కోవడం కోసం మన శాస్త్ర విజ్ఞానాన్ని మనం అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉంది. అందుకోసమని చెప్పి దీనికి తగిన విధంగా ప్రభుత్వాలు కూడ స్పదించవలసిన అవసరం ఉందని తెలియచేస్తూ, ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించినటువంటి సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ : అధ్యక్షా, జనవరి 26వ తేదీన గుజరాత్ రాష్ట్రంలో సంభవించినటువంటి భూకంపం యావత్ జాతికి, మన దేశానికి ఒక విషాదాన్ని మిగిల్చిందని చెప్పి తెలియచేసుకుంటున్నాను. రెండు నిమిషాల్లో వేలాది కుటుంబాలు కనుమరుగయిపోయాయి. వేలాది మంది పిల్లలు చనిపోయారు. తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలు, పిల్లల్ని కోల్పోయిన తల్లిదండ్రులు కొన్ని వేల మంది ఉన్నారు.

మనం సైంటిఫిక్‌గా ఎంత డెవలప్ అయినా, ఈనాటికీ ప్రకృతి వైపరీత్యాల నుండి మనం బయటపడలేకపోతున్నాం . తుఫాను , వరదలు వంటి కొన్ని నేచరల్ కెలామిటీస్ విషయంలో మాత్రం మనం కొంత ముందుగానే ఊహించడం, కనుక్కోవడం వల్ల ఆస్థి, ప్రాణ నష్టం ఎక్కువ జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొంటున్నాం . కాని ఈ భూకంపం విషయంలో ముందుగా ఎవరూ ఊహించలేకపోతున్నారు. భూకంపం ఏ స్కేల్‌లో ఉంటుందో, దాని పరిణామాలు ఏ రకంగా ఉంటాయో ముందుగా చెప్పలేకపోతున్నాం . దాని ఫలితంగా ఈరోజున ఇంత పెద్ద భూకంపం వల్ల వేలాది కుటుంబాలు నేలమట్టం అయ్యాయి. వేలాది బిల్డింగులు పేకమేడల్లాగా రెండు నిమిషాల్లో కూలిపోయాయి. గ్రామాలకు గ్రామాలు కనుమరుగైపోయాయని చెప్పి మనవి చేసుకుంటున్నాను.

గుజరాత్‌లో భూకంపం రాగానే గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి సహాయ చర్యల కొరకు అధికారులను పంపించారు. దేశంలో మన ప్రభుత్వమే మొట్టమొదటిసారిగా స్పందించింది. వెంటనే మనకు అందుబాటులో ఉన్న బ్లాంకెట్స్ పంపించడంతోబాటు, రిలీఫ్ కమీషనర్‌ను, అడిషనల్ డి.జి.ని అక్కడకు పంపించడం జరిగింది. ఆ విధంగా స్పందించి, అక్కడి పరిస్థితిని అవగాహన చేసుకుని మన పరిధిలో మనకు సాధ్యమైనంతవరకు గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో సహాయ చర్యలు చేపట్టడం జరిగింది.

అధ్యక్షా, ప్రకృతి వైపరీత్యాల విషయంలో ఏలాంటి తేడా లేదు ఎంత అభివృద్ధి చెందిన దేశాల్లో అయినా వీటిని చూస్తూనే ఉన్నాం . నిన్ననే ఎల్ సెల్వడార్‌లో మళ్లీ భూకంపం వచ్చింది. స్ట్రక్చరల్ డిజైన్స్‌లో మార్పులు తీసుకొనిరాగలిగితే కొంతవరకు విత్‌స్టాండ్ కావడానికి అవకాశం ఉంటుంది. నేను రెవెన్యూ మినిస్టర్‌గా ఉన్నప్పుడు మన రాష్ట్రంలో కూడ భూకంపాలు వచ్చే అవకాశం గల కొన్ని ప్రాంతాలను ఐడెంటిఫై చేయడం జరిగింది . కాకపోతే ఈ మార్పులు తీసుకొనిరావాలంటే ఇందులో కాస్ట్ ఇన్‌వాల్వ్ మెంట్ ఉంది. అయినా సరే ఈ ఐడెంటిఫై చేసిన ప్రాంతాల్లో స్ట్రక్చరల్ డిజైన్స్‌ల్లో మార్పులు తీసుకొనిరావలసిన అవసరం ఉంది. గుజరాత్ సంఘటన మన అందరికీ కనువిప్పు కలిగిస్తున్నది. తుఫాను, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల విషయంలో మనకు 36 గంటల ముందుగానే ఇన్‌ఫర్మేషన్ పొందే విధంగా టెక్నాలజీ అభివృద్ధి చెందడం వల్ల ఆస్థి, ప్రాణ నష్టాలను కొంతవరకు అయినా తగ్గించుకోగల్గుతున్నాం .కాని భూకంపం రాక గురించి ముందుగా ఊహించే శాస్త్ర విజ్ఞానం ఇంకా అభివృద్ధి చెందని కారణంగా భూకంపం బారి నుండి తప్పించుకోలేకపోతున్నాం . భవిష్యత్‌లో అయినా ఈ ప్రకృతి వైపరీత్యం నుండి తప్పించుకొనే టెక్నాలజీ గురించి కాన్సన్‌ట్రేషన్ చేయాలి. గుజరాత్ భూకంప బాధితులను ఆదుకోవడంలో అన్ని పార్టీలు రాజకీయాలకతీతంగా స్పందించి, సహాయ చర్యల్లో పాలుపంచుకున్నారు. మన దేశం ఏదైన ఒక క్రైసిస్‌ను ఎదుర్కొనేటప్పుడు యావత్ దేశం ఒకటవుతుందని గుజరాత్ భూకంప సంఘటన మరోసారి ఋజువు చేసింది. ఏది ఏమైనప్పటికీ ఆ కుటుంబాలకు తీరని అన్యాయం జరిగింది. వారికి నిజంగా నా ప్రగాఢమైన సానుభుతిని, సంతాపాన్ని తెలియచేసుకొంటూ, వారికి మనోధైర్యాన్ని

కల్పించవలసిందిగా భగవంతుడిని ప్రార్థిస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్ : 2001 జనవరి 26 న ఇంతకు మునుపెన్నడూ లేనంత స్థాయిలో గుజరాత్‌ను కుదిపివేసిన పెను భూకంప కారణంగా జరిగిన భారీ విధ్వంసం, అపార ప్రాణ నష్టం ఆస్తి నష్టం పట్ల ఈ సభ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించవలసిందిగా కోరుతున్నాను. Now the question is:

"That this House expresses its profound grief over the massive devastation and immense loss of life and property caused by the earth-quake of unprecedented magnitude that shook Gujarat on 26th January, 2001 and conveys its heart-felt sympathy to the members of the bereaved families."

The motion was adopted *nem con* all Members standing

## 2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ బి. వేముల వీరారెడ్డి మృతిపట్ల సంతాపము.

**SRI N.CHANDRABABU NAIDU** : Madam Speaker, I beg to move:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Bijivemula Veera Reddy, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

MADAM SPEAKER: Motion moved.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా 2000వ సం .డిసెంబరు 25 వ తేదీ సోమవారం ఉదయం తీవ్రమైన గుండెపోటుతో రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు, సహచర సభ్యులైన శ్రీ బి. వీరారెడ్డిగారు చనిపోవడం జరిగింది.

అధ్యక్షా, 1923 లో శ్రీ వీరారెడ్డిగారు కడప జిల్లా చిన్నకేశంపల్లి గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1959 కి ముందే ఆయన చిన్నకేశంపల్లి గ్రామ పంచాయితీకి వార్డు మెంబరుగా ఏకగ్రీవంగా ఎన్నికయి, తన రాజకీయ జీవితానికి శ్రీకారం చుట్టారు. 1959 లో జరిగిన పంచాయితీ ఎన్నికలల్లో చిన్న కేశంపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అప్పటి నుండి అంచలంచెలుగా ఎదుగుతూ పైకి వచ్చారు. 1964లో కేంద్ర సహకార బ్యాంక్ డైరక్టరుగా నూ, 1982లో బద్వేల్ తాలూకా సమితి ప్రెసిడెంట్‌గా , 1983లో కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. అదే మాదిరిగా 1967 నుండి 1999 వరకు, మధ్యలో కొంత గ్యాప్ వచ్చినప్పటికీ, ఏడు సార్లు శాసనసభ్యులుగా ఎన్నికయి, కొనసాగారు. 1985 లో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు. 1995లో పశు సంవర్థక శాఖ మంత్రిగా, చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. 1999లో మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రిగా పనిచేశారు.

1983లో ఆయన ఇండిపెండెంట్ ఎం .ఎల్. ఏ .గా ఎన్నికయ్యారు. 1984లో ....నాకు బాగా జ్ఞాపకం ... ఆగస్టు క్రైసిస్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం తెలుగుదేశం పార్టీని బలపరిచి, ఎంతో ఉత్సాహంగా ఎట్టి పరిస్థితుల్లో అయినా

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని చెప్పి కృషి చేశారు. ఈ రోజు .......... విద్యాధరరావుగారు చెపుతున్నారు ....ఆయన కూడ 1983లో ఇండిపెండెంట్ ఎం .ఎల్.ఏ .గా ఎన్నికయ్యారు కాబట్టి వారికి బాగా జ్ఞాపకం ఉంటుంది . వారంతా ఇండిపెండెంట్ ఫ్రంట్‌లో ఉన్నారు.

ఉ. 9.00

ప్రజాస్వామికంగా ఆ రోజు ఆ విధంగా ప్రభుత్వాన్ని మళ్లీ తేవడానికి నిరంతరం కృషి చేశారు. అప్పుడు విద్యాధర రావు గారు కూడా ఉన్నారు. వీరు, వీరారెడ్డి గారు చాలా బాగా కృషి చేశారు. ఈరోజు మనం చూస్తే, రాజకీయంగా వారు చాలా క్రింది స్థాయి నుంచి రావడం జరిగింది. పంచాయతీ మెంబరుగా ఎన్నికై, సహకార సంస్థలో బోర్డు డైరెక్టరుగా ఎన్నికై, తరువాత ఛైర్మన్ కావడం, తర్వాత జడ్‌పిపి ఛైర్మన్‌గా ఎన్నికవ్వడం, తదుపరి ఎమ్మెల్యే అయి, మంత్రి కావడం చాలా అరుదైన విషయం. దీనికి కారణం వీరారెడ్డి గారి నీతి నిజాయితీలు, పట్టుదలలే. 76 ఏళ్ల వయసులో ఉండికూడి పట్టుదలకు మారుపేరుగా ఉండేవారు. వీరికి రెండుసార్లు యాక్సిడెంట్స్ అయ్యాయి. కాలుకి, చెయ్యికి ఇబ్బంది కలిగినప్పటికీ ఏమాత్రం భయపడకుండా ఏ కార్యక్రమం పెట్టినా ముందుండే వ్యక్తి వీరారెడ్డి గారు. నియోజకవర్గంలో ఏ కార్యక్రమం జరిగినా, కార్యకర్తలకు, ప్రజలకు ఇబ్బంది కలిగినా ఇక్కడ నుండి రాత్రికి రాత్రి వెళ్లి పరామర్శించి, మర్నాడు సాయంత్రానికో, తెల్లవారేసరికో వచ్చేసేవారు. ఆ విధంగా రాత్రింబగళ్లు పని చేశారు. నేను ఎన్నోసార్లు వారిని నివారించేవాడిని. రోడ్లు చాలా డేంజరస్‌గా ఉన్నాయి, ఎక్కువ వెళ్లవద్దని చెప్పేవాడిని, అయినప్పటికీ నిరంతరం పని చేశారు.

ఆయన ఇరిగేషను ప్రాజెక్టుల కోసం చాలా కృషి చేశారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్ట్సు రావాలని, రైతాంగం బాగుపడాలంటే, రైతుల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడాలంటే రాయలసీమలో ఇరిగేషను ప్రాజెక్ట్సు రావాలని నిరంతరం కృషి చేశారు. ఎమ్మెల్యే నుంచి మంత్రి గా అయినాక చాలాసార్లు నా వద్దకు వచ్చి బ్రహ్మంగారి మఠం వద్ద రిజర్వాయరు రావాలని, రాకపోతే అక్కడి వెనుకబడిన ప్రాంతం వారు నష్టపోతారని అనే వారు. '' నాకు మంత్రి పదవి లేకపోయినా ఫరవాలేదు, బ్రహ్మంగారి మఠం ప్రాజెక్టును కంప్లీట్ చేయాలి'' అని అనేవారు.

అదే విధంగా సోమశిల సబ్‌మెర్జెన్స్ ఉంది. సోమశిల ప్రాజెక్టు కంప్లీట్ చేశాక, సబ్‌మెర్జి వల్ల ఎన్నో ఇళ్లు, గ్రామాలు పోయాయని, కాంపెన్సేషన్ ఇవ్వాలని, నెల్లూరులో బెనిఫిట్స్ వచ్చినప్పటికీ కడపలో సబ్‌మెర్జి అవుతోందని, దాని గురించి నిరంతరం అడిగేవారు. ఆ విధంగా ఇరిగేషను గురించే కాకుండా, వరదలు వస్తే నేను పర్యటించినపుడు చూశాను, ఎంత ఉత్సాహంగా పనిచేశారంటే, రాత్రింబవళ్లు నిద్రపోకుండా పనిచేశారు. వరదల వల్ల నష్టపోయిన వారి గురించి చాలా కృషిచేశారు. ఇదే కాకుండా పులివెందుల బ్యాక్‌వర్డ్ ఏరియా గురించి, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కావాలని, దానికోసం గట్టి కృషి చేశారు. రాజంపేట ప్రాంతంలో, చెయ్యేరు ప్రాజెక్టు కోసం కృషి చేసి దానిని కంప్లీట్ చేయడానికి ప్రయత్నం చేశారు. సకిలేరుపై 6 బ్రిడ్జీలు కావాలని ఒకసారి కాదు రెండుసార్లు కాదు, ఎన్నోసార్లు నావద్దకు వచ్చినపుడు నేను ఒక్కొక్కసారి విసుక్కున్నప్పటికీ, అన్నీ మీ ప్రాంతానికేనా అని అన్నప్పుడు, విసుగు విరామం లేకుండా మళ్లీ మళ్లీ వచ్చి చేయించుకునేవారు. ఆ విధంగా పెన్నా ప్రాజెక్టు డ్రింకింగ్ వాటర్ కోసం ప్రయత్నించారు. ఇంతే కాకుండా ఈరోజు కరెంటు విషయంలో పది సబ్‌స్టేషన్సు పెట్టినా, ఇంకా చాలా సమస్యలు ఉన్నాయని చెప్పి, అన్ని విషయాలలోనూ నిద్రపోకుండా కృషి చేశారు. నాకు, మంత్రులందరికీ బాగా జ్ఞాపకం – ముందు ఒక లెటర్ పంపించే వారు. తర్వాత పర్సనల్‌గా వచ్చి , ' లేఖ పంపించాను, ఏమైంది?' అంటూ వదిలిపెట్టకుండా వెంటబడే వ్యక్తి వీరారెడ్డి గారు.

క్యాబినెట్‌లో కూడా చూసేవాడిని. డయాబిటిస్ 130 దాటితే, 'నేను సమయానికి ఆహారం తీసుకోవాలి, వెడతాను ' అని పెద్దవారైనా ముందుగా అనుమతి తీసుకుని వెళ్లే వ్యక్తి ఆయన. వయసులో పెద్దవాడైనా క్రమశిక్షణలో చాలా కరెక్టుగా ఉండేవాడు.

కడపలో అనేక విద్యాసంస్థలు పెట్టి, వెనుకబడిన వారి అభివృద్ధి కోసం విపరీతంగా కృషి చేశారు. రైతులన్నా, వ్యవసాయమన్నా వారికి ఎనలేని అభిమానం. నాలుగు దశాబ్దాలుగా వారి రాజకీయ జీవితం చూస్తే అను నిత్యం రైతుల కోసం, వ్యవసాయం కోసం, వెనుకబడిన వారి అభివృద్ధి కోసం కృషి చేశారు. ఆనాడు వారు చనిపోయారని చెబితే నేను నమ్మలేకపోయాను. ఆరోజు మంత్రులతో టెలికాన్ఫరెన్సు పెడితే, చీటీ పంపించారు వీరారెడ్డి గారికి హార్ట్ ఎటాక్ వచ్చి, కొలాప్స్ అయితే కడప ఆసుపత్రికి తీసుకువెళ్లారని. నేను నమ్మలేకపోయాను. ముందురోజే పట్టుదలగా, గిద్దలూరు ఎమ్మెల్యే చనిపోతే అంత్యక్రియలు అయ్యేవరకు సాయంత్రం దాకా వుండి బద్వేలుకు వెళ్లారు. రాత్రి పడుకుని తెల్లవారేక హార్ట్ఎటాక్ వచ్చి చనిపోవడం జరిగింది.

అటువంటి మంచి వ్యక్తి, నిరంతరం ప్రజల సేవ చేయాలని క్రమశిక్షణతో ముందుకుపోవాలనుకునే వ్యక్తిని కోల్పోవడం రాష్ట్రానికి తీరని లోటు. మనం చూస్తున్నాము, రాయలసీమలో గ్రూపు పాలిటిక్సు మీకు తెలుసు. ఫ్యాక్షను పాలిటిక్సు మీకు తెలుసు. వాటికి అతీతంగా ఉంటూ, నిరంతరం నియోజకవర్గంలో తిరిగేవాడు. చాలాసార్లు డిస్కస్ చేశాము. ఈరోజు కడపలో ఫ్యాక్షన్సులేకుండా రాజకీయం నడపగలుగుతున్నాడంటే మనం అర్థం చేసుకోవాలి. ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకోగలిగితే ఇవన్నీ పోతాయి. అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు పోవాలి. ఇవి చేయగలిగితే ఫ్యాక్షన్సు ఉండవని చాలాసార్లు అనుకున్నాము.

అటువంటి మంచి వ్యక్తిని కోల్పోవడం రాష్ట్రానికి తీరని లోటు. అసెంబ్లీలో మనందరి మధ్య ఉంటూ ఈరోజు ఆయనను మనం చూడలేకపోతున్నాము. అటువంటి వ్యక్తి మరణానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి నియోజకవర్గ ప్రజలకు రాష్ట్రప్రభుత్వం తరఫున, మనందరి తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర) :- అధ్యక్షా, స్వర్గీయ బి. వీరారెడ్డి గారు 1923లో చిన్నకేశంపల్లి అనే కుగ్రామంలో జన్మించి, రైతు ప్రతినిధిగా, ఒక సర్పంచిగా, కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టరుగా, సమితి ప్రెసిడెంటుగా, 7సార్లు శాసనసభ్యుడిగా, మంత్రిగా వ్యవసాయ శాఖకు, పశుసంవర్థక శాఖకు, మార్కెటింగు శాఖకు ప్రాతినిధ్యం వహించి గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ సేవ చేసిన వ్యక్తి . దాదాపు 41 సంవత్సరాలు రాజకీయాలలో చాలా చురుగ్గా పాల్గొంటూ, 5 సంవత్సరాల కొద్ది కాలం మినహా, మొత్తం వారి జీవితం, అనగా 1959లో వారు రాజకీయాలలో అడుగు పెట్టి, చివరి శ్వాస విడిచే వరకు రాజకీయాలలో చురుగ్గా సేవ చేసిన వ్యక్తి ఆయన.

ఉ 9 .10

పెద్దలు, గౌరవనీయులు శ్రీ బి . వీరారెడ్డిగారు , నేను గత 10, 15 సంవత్సరాలుగా చాలా సందర్భాలలో కలిసి మాట్లాడేవాళ్లం . 1984 ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు కూడా అనేక సందర్భాలలో అనేక ప్రజాసమస్యల మీద అతనితో కలిసి చర్చించే అవకాశం కలిగింది . వారు రైతుల విషయాలలో, రైతుల సమస్యల పట్ల మరీ ముఖ్యంగా రాయలసీమలో వున్న సమస్యల పట్ల మనసు విప్పి మాట్లాడేవారు . ఆ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేసిన వ్యక్తి . గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా అతను చేసిన కృషి గురించి వివరించడం జరిగింది . వారు మంత్రిగా వున్నప్పుడు కూడా ఇదే అసెంబ్లీలో నన్ను పిలిపించి ఎన్నో విషయాలు మాట్లాడేవారు . ఒకసారి వారి శాఖకు సంబంధించిన ప్రశ్న వేసినపుడు కూడా ఎందుకు వేశావు, నన్ను అడిగితే చేసేవాడిని కదా అని అనడం జరిగింది . చింతపండు మార్కెట్ కమిటీల ద్వారా అమ్ముకునే అవకాశం లేకుండా పోయినపుడు, దానిని కూడా మిగిలిన కమడిటీస్‌లో చేర్చాలని సభలో ప్రశ్న వేస్తే వీరారెడ్డిగారు పిలిచి, ఫోన్ చేస్తే చేసేవాడిని కదా, దీనికి ప్రశ్న వేయాలా అని అనడం జరిగింది . రైతుల సమస్యలు పరిష్కరించాలనే తపన వారికి చాలా వుండేది . వారు మంత్రిగా వుండి

కూడా ఓపెన్‌గా రైతాంగానికి సంబంధించిన అగ్రికల్చర్ సర్వీసులు, విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి పెండింగ్ వున్న లక్షలాది కనెక్షన్లు వెంటనే ఇవ్వాలని వారు పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగింది . ప్రభుత్వానికి ఇబ్బంది అని కాకుండా రైతు సమస్యల పట్ల రాయలసీమ ప్రాంత రైతుల బాధలు బాగా తెలిసిన వారుగా ఆ మాట ఓపెన్‌గా చెప్పారు . ఇదే కాకుండా అనేక సందర్భాలలో వారు చెప్పేవారు . రాయలసీమలో వున్న పెండింగ్ ప్రాజెక్టుల గురించి మొత్తం అక్కడివి ఇక్కడివి అని కాకుండా ఏ ప్రభుత్వాలు వచ్చినా కూడా వీటిని ఆశించిన రీతిలో చేయాల్సిన రీతిలో చేయకుండా పోతున్నారని బాధపడేవారు . ఒక రైతు నాయకుడుగా, ఆ ప్రాంత అభివృద్ధి గురించి నిరంతరం కృషి చేసిన నాయకుని గురించి మాట్లాడడం జరుగుతోంది కాబట్టి వీటిని వివరించడం జరుగుతోంది . కేవలం ఆయన నియోజకవర్గానికి మాత్రమే పరిమితం కాకుండా రాయలసీమలో పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులన్నీ పూర్తి కావాలని కోరుకునేవారు . అందుకే నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను . అతను ఏదయితే ఆశించారో, రైతాంగ సమస్యలు, విద్యుత్ సమస్యలు, పెండింగ్ ప్రాజెక్టులు వీటన్నింటిని ప్రభుత్వం చేయడంద్వారా వీరారెడ్డిగారికి నిజమయిన నివాళి ఇచ్చినవారం అవుతాము . కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆ కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను గతంలో కూడా స్వర్గీయ మాధవరెడ్డిగారి పేరుమీద ఎస్ఎల్‌బిసి కంప్లీట్ చేస్తామని చెప్పడం జరిగింది . దానికి వారి పేరుపెడతామని కూడా ప్రకటించారు . అదేవిధంగా రాయలసీమలోని హంద్రీ –నీవా, గాలేరు– నగరి, తుంగభద్ర హై లెవెల్ కెనాల్, కడప పార్‌లర్ కెనాల్ గాని, రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న 4 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం గానీ వారి పేరుమీద చేయడం ద్వారా వారికి నిజమయిన నివాళి అర్పించినట్లవుతుందని తెలియజేస్తున్నాను . వారు మంత్రిగా వున్నందున మరీ ముందుకు రాలేకపోయారు గానీ ఆ ప్రాంత రైతులు ముఖ్యమంత్రిగారికి తమ సమస్యలు రిప్రజెంట్ చేసినపుడు కూడా వారు రైతుల తరఫున మాట్లాడడం జరిగింది . ఇందుకు సంబంధించి ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు మా సంపూర్ణమయిన మద్దతు వుంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తూ, శ్రీ బి . వీరారెడ్డి గారు 1959 లో కాంగ్రెస్‌పార్టీలో ప్రవేశించి 1983 వరకు సుమారు 30 సంవత్సరాల పాటు కాంగ్రెస్‌పార్టీలో చురుకుగా పాల్గొన్నవారు . అటువంటి చురుకయిన మహానాయకుడు మన మధ్య లేకపోవడం నిజంగా చాలా బాధాకరంగా వుంది . వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబసభ్యులకు అందరికి భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని కోరుతూ, మరొక విషయం మనవి చేస్తునాను . ఈరోజు బద్వేల్ ఉపఎన్నిక జరుగుతోంది . వారి ఆత్మకు శాంతి కలగాలంటే ప్రశాంతంగా, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగాలంటే అందుకు కావలసిన అన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, శ్రీ బి. విరారెడ్డిగారు , నేను మొట్టమొదటిసారిగా 1983 లో అసెంబ్లీకి ఎన్నికయ్యాము . ఆ రోజు నుండి వారు నమ్మిన సిద్ధాంతాలపైన గట్టిగా మాట్లాడి దానిని సాధించడం కోసం చర్చ చేసేదాంట్లో ఎదుటివారిని కన్విన్స్ చేసే దాంట్లో ఎప్పుడూ కూడా వెనక్కు పోయేవారు కాదు . అటువంటి వీరారెడ్డిగారు 1984 లో రాజకీయ సంక్షోభం జరిగితే, దాని పునరుద్ధరణ కోసం నందిహిల్స్, బెంగుళూరు, మైసూరు మాతోపాటు రావడం జరిగింది . అప్పటి నుండి కంటిన్యూగా కలిసి పనిచేస్తూ, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరఫున ఇన్‌చార్జిగా వచ్చి ఎల్‌బి నగర్‌లో బాధ్యత తీసుకుని అక్కడ వున్న కార్యకర్తలందరినీ కలుపుకుని రాత్రింబగళ్లు అక్కడేవుండి పనిచేసిన వ్యక్తి . వారు హఠాత్తుగా చనిపోయారంటే నమ్మలేకపోతున్నాను . వారు నాకు మొదటినుండి ఆప్తులు, బాగా తెలిసిన వారు . వారు ఈ రోజు హౌస్‌లో లేకపోవడం నిజంగా చాలా బాధాకరం అటువంటి వారు రెగ్యులర్‌గా ప్రజాసమస్యలను పట్టించుకుంటూ వారి బద్వేల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినవారు . వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు, భగవంతుడు మనోస్థైర్యం కలుగజేయాలని కోరుకుంటూ మాపార్టీ తరఫున మాయొక్క ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

ఉ.9.20

**శ్రీ నోముల నరసింహయ్య :** అధ్యక్షా, దివంగత మంత్రి వీరారెడ్డిగారు మన మాజీ శాసన సభ్యులు రాఘవ రెడ్డిగారితో సన్నిహితమైన సంబంధాలు కలిగి వుండేవారు. వారు పట్టుదలతో, రాజీలేని పద్ధతులలో వ్యవహరిస్తూ వుండేవారు. రైతు కుటుంబంలో జన్మించి, క్రిందిస్థాయి నుంచి అనేక పదవులను అలంకరించి, రైతు బాధలను అర్థం చేసుకుని, రైతు నాయకుడిగా పనిచేసి మంత్రి పదవి వరకు ఎదిగారు. ఆయన తన అభిప్రాయాలకు భిన్నంగా ఎటువంటి రాజీ పడకుండా పట్టుదలతో నమ్మిన సిద్ధాంతాల కోసం పనిచేసిన వ్యక్తి. రైతుల ఆందోళనలు కాని, రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కాని వారిని ఎంతో కలచివేసేవి.

ఈనాడు మన మధ్య వీరారెడ్డిగారు లేకపోవడం చాలా విచారకరమైన విషయం. వీరారెడ్డిగారి ఆత్మకు శాంతి చేకూరాలంటే, రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ, రైతుల ఆత్మహత్యలను ఆపివేసేందుకు తగిన విధంగా స్పందిస్తూ ప్రభుత్వం పనిచేయవలసిన అవసరం వుంది. అప్పుడే మనం వారి ఆత్మకు నిజంగా శాంతిని చేకూర్చిన వారమవుతామని తెలియజేస్తూ, వీరారెడ్డిగారి మృతి పట్ల సి.పి.ఐ.(ఎం) పార్టీ పక్షాన వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

**శ్రీ కె.విజయ రామారావు :** అధ్యక్షా, వీరారెడ్డిగారు నాకు 1983 నుంచి పరిచయం వున్న వ్యక్తి. నేను ఏ ఉద్యోగంలో వున్నా, ఒక మిత్రుడిగా చాలా కాలం నుంచి మా ఇద్దరికీ చాలా సన్నిహిత పరిచయం వుండేది. వారితో నాకు గల పరిచయానికి సంబంధించిన సంఘటనలు నా మనసులో కదులుతున్నాయి. వారు టేకప్ చేసిన ఇష్యూస్‌కు సంబంధించి, చాలా సందర్భాలలో వారు నాతో చెప్పిన మాటలు నాకు గుర్తుకొస్తున్నాయి. ఆయనలో వున్న విపరీతమైన పట్టుదల, ఒక స్నేహితుడిగా ఆయన నాపై చూపిన ఆప్యాయత ఎప్పటికీ మరువలేనటువంటిది.

ఆ మధ్య ఒకసారి నేను కడప జిల్లాకు వెళ్లాను. మధ్యాహ్నం 1.00 గంటకు వెళ్లవలసింది సాయంత్రం 5.00 గంటలకు వెళ్లాను. అప్పటి వరకు ఆయన బంగ్లాలో నా కోసం ఎదురు చూస్తూ కూర్చున్నారు. అప్పటికి నేను భోజనం చేయలేదు. సాయంత్రం 5.00 గంటలైంది, ఇప్పుడు భోజనమేమిటని నేనంటే, అలా కాదని వంట చేయించి బలవంతంగా నా దగ్గర కూర్చుని వడ్డించారు. ఇది వారు చనిపోవడానికి 10 రోజుల క్రితం జరిగిన సంఘటన. ఆయన చాలా మంచి స్నేహితుడు. తన స్నేహితులను కాని, తనతో పనిచేసే వారిని కాని ఆయన చాలా ఆప్యాయంగా చూసేవారు.

నేను ఆర్.టి.సి.లో పనిచేసినపుడు జరిగిన సంఘటనను నేను తరచు గుర్తుకు తెచ్చుకుంటుంటాను. వారు నన్ను పోరుమామిళ్లకు తీసుకువెళ్లడం జరిగింది. దగ్గర దగ్గర 4, 5 గంటలపాటు ఊరంతా తిప్పించారు. బస్ స్టేషన్ నిర్మాణానికి వారు చూపించిన స్థలం సరిగా లేదు, ఇంకా బాగుండాలని నేను చెప్పినపుడు, రాజకీయానికి తావు లేకుండా అందరికీ అనువుగా వుండాలనే అభిప్రాయంతో ఊరంతా కాలి నడకన తిరిగి చూసి ఒక సైట్ సెలక్ట్ చేయడంలో ఆయన చేసిన సహాయం మరచిపోలేనిది. అలాగే, కూకట్‌పల్లిలో ఒక 'వీక్లీ మార్కెట్' వుండేది. ఆ చుట్టుప్రక్కల గల 4 ఎకరాల ప్రాంతమంతా రద్దీ పెరిగిపోయింది, అక్కడ చెడు వాసన వస్తోంది, దానిని మార్పించడానికి మీరేమైనా చేయాలని కోరినపుడు ఆయన స్పందించిన తీరు నాకెప్పటికీ జ్ఞాపకం వుంటుంది. వారు 'హెడాఫ్ ది డిపార్ట్‌మెంట్' ను పంపించి అదే రోజున ఇన్‌స్పెక్ట్ చేయించారు. అదే రోజున నాకు మళ్లీ ఫోన్ చేసి విషయం తెలుసుకున్నారు. మీరు మళ్లీ నా రూమ్‌కు రావద్దని చెప్పినా కూడా వచ్చి దానికి ప్రత్యామ్నాయంగా ఇంకొక 5 ఎకరాల భూమిని వేరే చోట కలెక్టర్‌తో మాట్లాడి ఇప్పించిన వ్యక్తి ఆయన.

వారి నియోజక వర్గంలో చేసిన పనుల గురించి చెప్పనక్కర లేదు. మీ అందరికీ నాకంటె బాగా తెలుసు. పట్టు పడితే ఒదిలిపెట్టే మనిషి కాదు ఆయన. వారి లేఖలు అందరికీ చాలా పరిచయం. ముఖ్యంగా నెల్లూరు–బళ్లారి రోడ్డు గురించి, పోరు

మామిళ్ల-మైదుకూరు రోడ్డు గురించి నాకు కనీసం 15, 20 సార్లు లేఖలు వ్రాయడం, పైగా వద్దని అంటుంటే కూడా రూమ్‌కు వచ్చి ఈ పని అయిందా అని అడగడం సమస్యల పట్ల ఆయనకు గల శ్రద్ధను గురించి తెలియజేస్తున్నాయి.

ఒక స్నేహితుడిగా, ప్రజా నాయకుడిగా, మంత్రిగా ఆయన మన మధ్య లేకపోవడమనేది మనందరికీ తీరని లోటు, నాకు వ్యక్తిగతంగా తీరని లోటు. వర్డ్స్‌వర్త్ చెప్పిన ఒక సూక్తితో వారికి నా నివాళులను అర్పిస్తున్నాను. A good died person and thou whose hearts are dried as summer dust burn to the socket. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని కలుగజేయాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు :** అధ్యక్షా, పెద్దలు వీరారెడ్డిగారు చనిపోయారనే మాటను ముందు నేను నమ్మలేకపోయాను. ఎందుకంటే, వారి మరణానికి కేవలం 2 రోజుల ముందు వరంగల్‌లో జరిగిన 'కాటన్ టెక్నాలజీ మిషన్' జరిగినపుడు వారితో పాటుగా నేను, సోదరులు శ్రీహరిగారు, దయాకర్‌గారు, మేమంతా పాల్గొన్నాము. 'అన్నా, రెస్ట్ తీసుకున్న తరువాత ట్రైన్‌లో తీసుకెళతాము' అంటే, 'కాదు, నాతో ఆరుగురున్నారు, అందరం కలసి బై రోడ్ వెళతామని' చెప్పి హైదరాబాదు వచ్చేసారు.

అంత పెద్ద వయసులో వుండి కూడా ఏనాడూ అలుపు లేకుండా తిరిగిన మనిషి. మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా, ప్రజల మధ్యన ప్రజల కొరకు వున్న మనిషి ఆయన. ఆ ప్రాంతంలో తనను అభిమానించే వారు ఎంత చిన్న కార్యకర్త అయినా కాని కోరితే, ఈ వయస్సులో ఇబ్బంది అవుతుందేమో అని ఆలోచించకుండా ఎన్ని వందల మైళ్లయినా సరే ప్రయాణించే వ్యక్తి ఆయన. ప్రజలను సంతోష పరచాలని వారితో ఆనందం పంచుకోవాలని ఆశించి, వారితో కలిసి మెలిసి తిరిగిన వ్యక్తి. వీరారెడ్డిగారు ఆజానుబాహుడు, స్ఫురద్రూపి. కండువా వేసుకుని ఎప్పుడూ తెలుగుతనం ఉట్టిపడుతూ, తెలుగు రైతులా కనపడుతూ వుండేవారు.

ఉ. 9.30

వారికి వ్యవసాయమన్నా, రైతులన్నా అపారమయిన అభిమానం. రైతుకు సాగునీరు ఉంటే మంచి పంటలు పండించుకుంటారు, ఆదాయం పెరుగుతుంది, జీవన పరిస్థితులు మెరుగవుతాయనే ధృఢమయిన విశ్వాసం కలిగిన వ్యక్తి వారు. 1980లో శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానమంత్రిగా, శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షులుగా ఉన్నప్పుడు వారు ఢిల్లీకి వెళ్లి రాయలసీమ ప్రాంతానికి సాగునీరు కల్పించాలని, కృష్ణా జలాలను కల్పించాలని కోరిన మహానుభావులు. వారు రామారావుగారి నేతృత్వంలోని ప్రభుత్వంలో కీలకమయిన శాఖ వ్యవసాయ శాఖను నిర్వహించారు. పోయిన 5 సంవత్సరాల్లో కూడా పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ మొదలగు శాఖలను నిర్వహించారు. ముఖ్యమంత్రిగారి స్వర్ణాంధ్రప్రదేశ్‌లో కూడా కీలకమయిన పాత్రను నిర్వర్తించారు. ముఖ్యమంత్రిగారి కృషిలో పాలుపంచుకున్నారు. అభివృద్ధి చేశారు. ముఖ్యమంత్రిగారికి అనుగుణంగా చక్కని పథకాలను ముందుకు తీసుకువెళ్లారు. చిన్న *తరహా నీటిపారుదలకు సంబంధిం* చి వారు ఎంతో కృషి చేస్తూ వచ్చారు. అంత వయస్సులో కూడా మార్కెటింగ్ శాఖామాత్యులుగా అన్ని జిల్లాలు తిరిగి సబ్ కమిటీల్లో పాల్గొని రైతుల నిర్ణయాలను తెలియజేశారు.

కొంత కాలం రైతులు పండించిన ధాన్యానికి సరయిన ధర రానప్పుడు ముఖ్యమంత్రిగారు చెబితే వారు, నేను, నాదం జనార్ధనరెడ్డిగారు ఢిల్లీకి వెళ్లి అక్కడ ఇందుకు సంబంధించి కృషి చేయడం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీలో పాల్గొంటూ, రైతుకు మద్ధతు ధర వచ్చేటట్లు చేయాలని తాపత్రయపడ్డారు. వారు చనిపోయిన తరువాత పెద్ద కర్మకు వెళ్లినప్పుడు అక్కడ వేలాది మంది ప్రజల కళ్లల్లో నీళ్లు తిరిగాయి. జూనియర్, డిగ్రీ, బిఇడి కళాశాలలు పెట్టి ఆ ప్రాంతంలోని వేలాది మందికి విద్యావకాశాలను పెంపొందించిన మహానుభావులు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఎవరయినా కూడా అంతా సమభావంతో, ప్రేమతో వారి హృదయాలను చూరగొన్నారు. అటువంటి వ్యక్తి మన మధ్యన లేకపోవడం అన్నది తీరని లోటు. ముఖ్యంగా కడప జిల్లాలో

ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఎన్నో ప్రాజెక్టులను సాధించాలని తద్వారా వెనకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధికి ముందుకు సాగాలని తహతహలాడిన వ్యక్తి వారు.

తెలుగుగంగ ప్రాజెక్ట్ వారి చిరకాల వాంఛ. ఆనాడు రామారావుగారు ప్రారంభించారు. చంద్రబాబునాయుడుగారికి కావలసిన సహకారం అందచేస్తూ, వీలయినంత త్వరగా పూర్తి చేయాలనే ప్రయత్నం వారు చేస్తూ వచ్చారు. కాబట్టి తెలుగుగంగ పథకం ఎంత త్వరగా పూర్తి అ యితే అంత త్వరగా వారి ఆశయం నెరవేర్చిన వారమవుతాము. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానానికి మద్ధతు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః అధ్య క్షా, వీరారెడ్డిగారి మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. నేను కడప జిల్లాకు ఇన్‌ఛార్జ్‌గా ఉండడం వారితో పని చేయడం జరిగింది. కాబట్టి వారితో నాకు ఒక ప్రత్యేకమయిన అనుబంధం ఏర్పడింది. ఈ నాలుగు సంవత్సరాలు ఆ జిల్లా విషయంలో మొత్తం చర్చించాము. వారికి ఉన్న పట్టుదల తెలిసింది. వారు ఏ పని చేపట్టినా అది పూర్తి అయ్యేవరకు విశ్రమించేవారు కాదు. దానిఫాలోఅప్ పూర్తిగా చేసేవారకు దానిని ఫాలో అయ్యేవారు. పట్టుదల, నిరాడంబరత, నిర్మోహమాటము, మంచి మనస్తత్వము ఇవన్ని కూడా వారిలో పూర్తిగా నిండిఉన్నాయి. వారి సుదీర్ఘ రాజకీయాల్లో ఇవన్నీ చోటుచేసుకొని ఉన్నాయి.

కొన్ని రోజుల క్రితం వరదలు వచ్చినప్పుడు వారితో నేను అక్కడ తిరిగాను. వారు అప్పుడు బద్వేల్‌లో ఉన్నారు. చిన్నకేశంపల్లిలో సీరీస్ ఆఫ్ టాంక్స్ బ్రీచ్ అయ్యాయి. ఆ రోడ్డున కారులో రావడం ఎవరి వల్లకాదు. కాని జీపులో ఎక్కి ధైర్యంగా వాగు దాటి కడపకు వెళ్లి వచ్చిన వ్యక్తి వారు. దీనివల్ల వారి లోపుల ఏ విధమయిన పట్టుదల ఉందో తెలుస్తోంది. అక్కడ పోలీసుల సహాయంతో , కలెక్టర్‌గారికి చెప్పించి వెంటనే ఆ ప్రజలను ఆదుకోవాలనే తపనతో ముందుకుసాగారు. దీనిద్వారా వారి సంకల్పం ఏమిటో అర్ధమవుతుంది. ఈనాడు రాయలసీమలో వారికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. వెనకబడిన రాయలసీమ ప్రాంతానికి తెలుగుగంగ విషయంలో ఎంతో కృషి చేశారు. తెలుగు గంగ ప్రారంభించినప్పటి నుండి వారి తపన చూస్తూ ఉంటే వారి కమిట్‌మెంట్ తెలుస్తుంది.

1996లో సోమశిల ప్రజలు నిరాశ్రయులయితే వారికి ధైర్యం చెప్పి విరామం లేకుండా పూర్తిగా వారి మధ్యనే ఉండి ఆదుకున్నారు. వారు తమ వృద్ధాప్యాన్ని కూడా లెక్కచేయకుండా ఎప్పుడూ కారులోనె ప్రయాణించేవారు. రెండు సార్లు వారికి మేజర్ యాక్సిడెంట్స్ అయ్యాయి. ఫ్రాక్చర్ అయినాకూడా, కారులోనే ప్రయాణించేవారు. మినిమం సపోర్ట్ ప్రైస్‌మీద అగ్రి కల్చర్ సబ్ కమిటి వేస్తే సూర్యాపేట మార్కెట్‌లో సరిగ్గా ధర లేదుఅని తెలిసినప్పుడు అక్కడికి వెళదామని రాత్రి 9 గంటలకు నాకు ఫోన్ చేసి రేపు 9 గంటలకు రండి అక్కడ ఉంటానని అన్నారు. మీరు వద్దు, నేను, శోభనాదీశ్వరరావుగారు వెళతామని అన్నా కూడా ఉదయం 9 గంటలకు వారు అక్కడ ఉన్నారు. రాత్రి 12 గంటలకు బద్వేల్‌లో బయలుదేరి ఉదయం 9 గంటలకు సూర్యాపేటకు వెళ్లి మళ్లీ బద్వేలు చేరుకున్నారు. ఈ విధంగా అన్ని గంటలూ ప్రయాణం చేశారు. రైతుల పట్ల వారికున్న ప్రేమ ఎంతో తెలుస్తోంది.

వారు మరణించినప్పుడు నేను ముఖ్యమంత్రిగారితో వెళ్లడం జరిగింది. అక్కడున్న అశేష ప్రజానీకాన్ని చూసినట్లయితే, వారు ప్రజల మద్ధతును ఏ విధంగా గైకొన్నారో తెలిసింది. వారికి ప్రజలంటే ఏ విధమయిన ఆప్యాయత ఉందో అర్ధమవుతుంది. ఈనాడు వారికి నివాళులు అర్పించడానికి వేలాది మంది వచ్చారు. అక్కడున్న ప్రజలంతా శోకాతప్తులయినారు. ఈనాడు ఇక్కడ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వారికి నిజమయిన నివాళులు, ఆత్మశాంతి కలగాలంటే వారు కోరుకున్నవి జరగాలి. అక్కడ

ఈనాడు ఎన్నికలు జరుగుతున్నాయి. మేము ప్రస్తావించకూడదని అనుకున్నాము. వారు రాయలసీమలోని వారి నియోజకవర్గంలో ఏ కార్యక్రమాలు చేపట్టాలని కోరుకున్నారో వాటిని మనము పూర్తి చేయాలని కోరుతున్నాను. అందుకుగాను ముఖ్యమంత్రిగారు స్పందించి పూర్తిగా వారు కోరుకున్న పనులు పూర్తి చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతున్నాను. ముఖ్యంగా అన్నగా వారు లేని లోటు నాకు తీరనిది. వారు నాకు ఫోన్ చేసి తమ్ముడూ అని పిలిచేవారు. ఏ విషయాన్నయినా నిర్మోహమాటంగా మాట్లాడేవారు. వారికీ నాకూ ఉండే అనుబంధం నాకు బాధను చేకూర్చింది. వారి ఆత్మ శాంతికై భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

ఉ.9.40

శ్రీ జె.రత్నాకరరావు(బుగ్గారం) :- అధ్యక్షా, శ్రీ వీరారెడ్డి గారి ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఆయన సహనశీలి, మంచి మిత్రుడు. ఆయన మృతి వల్ల ఆయన కుటుంబానికి కలిగిన నష్టాన్ని ఎవ్వరమూ పూర్తి చేయలేము. ఆయనకు 76 సంవత్సరాల వయసున్నప్పటికీ ఆయనను ఏదేని పనిపై కలిసి మాట్లాడాలనుకున్నప్పుడు వెంటనే అందరితో కలిసి మాట్లాడేవారు. నేను ఒకటి, రెండు పర్యాయాలు ఆయన వద్దకు పనిమీద వెళితే, ఆయన ఆ పనిని చేసి నాకు లెటర్ కాపీని కూడా పంపించారు. తెలుగువాడుగా, తెలుగు సంస్కృతి ని పుణికిపుచ్చుకొన్న మంచి మిత్రుని నేడు మనం కోల్పోయినందుకు విచారం వ్యక్తం చేస్తున్నాను. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్.వి.సుబ్బారెడ్డి(పత్తికొండ) :- అధ్యక్షా, శ్రీ వీరారెడ్డి గారి ఆకస్మిక మృతి వార్తను విని నేను నమ్మలేకపోయాను. గిద్దలురు శాసనసభ్యుడు శ్రీ విజయకుమార్ రెడ్డి అంత్యక్రియలకు నేను వీరారెడ్డి గారు కూడా హాజరైనాము. ఆరోజు సాయంత్రం ఆరు గంటలకు వీరారెడ్డి గారు ఆయన స్వగ్రామానికి వెళతానంటే ఇప్పటికే చాలాప్రొద్దు పోయింది రేపు ఉదయం వెళ్లండని చెప్పాను. ఆయన కేవలం రెండు గంటల ప్రయాణమే కాబట్టి నేను వెళతానని ఆయన వెళ్లారు. మరుసటి రోజు ఉదయం నా మిత్రుడు ఒకరు ఫోన్ చేసి వీరారెడ్డి గారు మరణించినట్లు టి.వి. లో 'ఫ్లాష్ ' వేయడం జరుగుతోందని చెపితే నేను విని నమ్మలేకపోయాను. కేవలం 12 గంటల వ్యవధిలో మంచి మిత్రుడు చనిపోయాడంటే నమ్మలేకపోయాను. శ్రీ వీరారెడ్డి గారి ఆకస్మిక మృతితో తెలుగుదేశం పార్టీ మంచి కార్యకర్తను, పట్టుదల కల నాయకుణ్ణి కోల్పోయిందని తెలియజేస్తున్నాను. వీరారెడ్డి గారు ఏదేని పనిని సాధించాలంటే అహర్నిశలు కృషి చేసి దానిని సాధించేంతవరకు నిద్రపోయేవారు కారు. నాకు ఆయనతో సన్నిహిత సంబంధం ఉంది. 1956వ సంవత్సరంలో ఆయన చెన్నకేశం పల్లి సర్పంచ్‌గా ఉంటే నేను ఆల్లగడ్డ సర్పంచ్‌గా ఉన్నాను. ఆయన 1972వ సంవత్సరంలో శాసనసభ్యుడుగా ఉంటే, నేను ఇండిపెండెంట్ శాసనసభ్యునిగా ఉండి, రాజకీయంగా కలిసిమెలిసి పనిచేశాము. 1982వ సంవత్సరంలో ఆయన డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ గా ఉంటే నేను కర్నూలు జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షునిగా పనిచేశాను. 1983వ సంవత్సరంలో అప్పటి మంత్రివర్గములో ఇద్దరం కలసి కొంత కాలం మంత్రులుగా పనిచేశాము. శ్రీ వీరారెడ్డి గారు తెలుగుదేశం పార్టీలో ఉండి పార్టీ అభివృద్ధికి, కడప జిల్లా అభివృద్ధికి కృషి చేశారు. వీరారెడ్డి గార్కి ఒకపని చెపితే ఆయన శ్రద్ధతో ఆ పని చేసిపెట్టేవారు. కొన్ని సందర్భాలలో ఆ పని ఎంత వరకు జరిగింది, ఏ అధికారికి చెప్పడం జరిగింది తదితర వివరాలు తెలియజేస్తూ, పని చెప్పిన వారికి అన్ని విషయాలు లేఖ ద్వారానో, ఫోన్ చేసైనా చెప్పేవారు. ప్రస్తుతమున్న మంత్రివర్గ సభ్యులు ఈ విషయాన్ని ఆదర్శముగా తీసుకోవాలి. ఏవరైనా శాసనసభ్యులు మంత్రులకు చెప్పిన పని జరిగిందా ? లేదా? ఫాలోఅప్ చేసి శాసనసభ్యులకు చెప్పే ఆనవాయితీని పాటించాలి. వీరారెడ్డి గారి లాంటి మహోన్నత వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా విచారకరమైన విషయం. ఆయన మృతిపట్ల చాలా బాధపడుతూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని ఆ భగవంతుని వేడుకొంటూ, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ కోళ్ల అప్పలనాయుడు(ఉత్తరాపల్లి) :- అధ్యక్షా, శ్రీ వీరారెడ్డి గారి ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ రాష్ట్ర ం రాజకీయ సంక్షోభంలో ఉన్నప్పుడు వీరారెడ్డిగారు, నేను తదితర శాసనసభ్యులందరం కలిసి బెంగుళూరు వగైరా ప్రదేశాలు వెళ్లినప్పుడు నాకు ఆయనతో పరిచయం ఏర్పడింది. వీరారెడ్డి గారు మీకు 'అన్నయ్యా' అని కొందరు నన్ను అడిగేవారు. మేము సంపూర్ణమైన స్నేహితులమని నేను చెప్పేవాడిని. ఈ రోజు వీరారెడ్డి గారు ఈ సభలో లేకపోవడం తీరని లోటని మనవి చేస్తున్నాను. ఆయన సౌమ్యమైన వ్యక్తిత్వం కలవారు. ఆయన శాంతియుతంగా రాజకీయాలు చేసిన ఘనుడు. ఆయన నీ వయస్సెంత అని నన్నడిగినప్పుడు 73 సంవత్సరాలని నేను చెపితే, నాకు 76 సంవత్సరాలని చెప్పారు. ఆయన ఆరోగ్యం కొంత కుంటుపడినప్పటికీ ఏ ఒక్కరూ చేయలేని కార్యక్రమాలు చేసిన ఘనుడు ఆయన. వీరారెడ్డి గారు ఇన్‌ఛార్జీ మంత్రిగా మా విజయనగరం జిల్లాకి పనిచేసి మాకందరకూ ఆనందం కలిగించే కార్యక్రమాలు చేశారు. ఎన్నో కార్యక్రమాలు అందరికీ నచ్చ చెప్పి, ఎంతో ఓపికతో పనిచేశారని తెలియజేస్తున్నాను. వీరారెడ్డి గారి లాంటి మహోన్నత వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా విచారకరమైన విషయం. తెలుగుదేశం పార్టీ మంచి కార్యకర్తను, పట్టుదల కల నాయకుణ్ణి కోల్పోయిందని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను. వారి కుటుంబానికి, నియోజకవర్గం ప్రజలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

డా. (శ్రీమతి) జి. ఉమ :- అధ్యక్షా, పెద్దలు వీరారెడ్డి గారి మృతి ఈ శాసనసభకి తీరని లోటు. ఆయన తన రాజకీయ చరిత్రలో అంచలంచెలుగా ఎదిగి, ప్రజల మనస్సుల్లో మచ్చలేని వ్యక్తిగా నిలిచిపోయారు. ఆయన వయస్సులో పెద్దవారైనా చిన్నవారమైన మేము వెళితే ఎంతో అభిమానముగా, గౌరవముగా పలకరించేవారు. మాకు, వారి కుటుంబానికి ఎంతో కాలంగా పరిచయం ఉంది. నియోజకవర్గంకి సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు, మేము వారి వద్దకు వెళితే ఆయన వెంటనే స్పందించి, ఆ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలి చెప్పేవారు. ఏదేని కారణం చేత ఆ సమస్యకు పరిష్కారం లభించిక పోయిన వారు సవివరంగా తెలియజేసేవారు. ఇటువంటి వారు మనమధ్య లేకపోవడం బాధాకరమైన విషయం. వారికి ఉన్న దీక్ష, పట్టుదల, త్యాగనిరతి మనమందరం ఆదర్శముగా తీసుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తూ, ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

ఉ. 9.50

డా.ఎస్. శివ ప్రసాద్ ః- అధ్యక్షా, వీరారెడ్డిగారు చనిపోవడానికి కొద్ది రోజుల ముందు ఒక స్నేహితుడు నాకు ఫోన్ చేసి ఒక జ్యోతిష్కుడు చెప్పాడని, ' క్యాబినెట్‌లో ఒక మంత్రి గారికి హార్ట్ ఎటాక్ వచ్చి చనిపో బోతున్నారు , నీవు జాగ్రత్త ' అని అన్నాడు. ఇదేమిటని నేను ఆలోచించసాగాను. ఒకరోజు టెలి కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రిగారి సమక్షంలో వీరారెడ్డి గారు హార్టెటాక్‌తో చనిపోయారు, దానిని కన్ఫర్మ్ చేయాలని కడప హాస్పటల్‌కు తీసుకు పోతున్నారని తెలిసింది. ముఖ్యమంత్రి గారు అప్పుడు అన్ని విషయాలను తెలుసుకొని, ఆ తరువాత అది నిజమేనని ధృవపరచడం జరిగింది. రాయలసీమలోని ఒక మంత్రిగారు, సీనియర్ నాయకుడు అయిన అతను, నేడు రాజకీయాలకు కొత్తయిన యువ నాయకులకు ఆదర్శప్రాయంగా ఉన్నారు. ఆయన వృద్ధుడు అయినప్పటికీ అలుపెరుగని నాయకుడు. అంతేకాకుండా పనిని సాధించడంలో పట్టువదలని విక్రమార్కుడు. తెలుగు గంగ కోసం ఎంతో కృషి చేశారు. ఇంకా బ్యాలెన్స్ పని ఏదయితే ఉందో దానిని పూర్తి చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పడం హర్షనీయం . వీరా రెడ్డిగారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నాను. వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపన్ని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారి సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జి.కుతూహలమ్మ (వేపంజేరి):- అధ్యక్షా, వీరారెడ్డిగారి మృతికి ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, నేను సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఇటీవల గుజరాత్‌లో సంభవించిన భూకంపం వలన భారీగా జన నష్టం, ధన నష్టం జరిగింది . అది ప్రకృతి సిద్ధంగా జరిగింది. అలాగే వీరారెడ్డిగారి మృతి కూడా ప్రకృతి సిద్ధంగానే జరిగింది. అయితే ప్రతిసారీ అసెంబ్లీ సమావేశాలు మొదలవగానే ఈ సంతాప తీర్మానాలు చేయడం చేయవలసి వస్తోంది. గతంలో మాజీ శాసన సభ్యులు, మాజీ మంత్రులు చనిపోవడం జరిగితే మనం సంతాప తీర్మానాలు చేసేవారము. ఇది అందరం గమనిస్తూనే వున్నాము. కోస్తా జిల్లాలకు సంబంధించిన మంత్రివర్యులు, సర్కారుకు చెందిన యువకుడు రమణగారు చనిపోవడం చాలా బాధాకరం. వారికి సంతాపం తెలిపాము. తెలంగాణా జిల్లాకు చెందిన మాధవ రెడ్డిగారికి కూడా ఈ సభలోనే సంతాపం తెలిపాము. రాయల సీమ జిల్లాకు చెందిన ప్రస్తుత మంత్రివర్యులు, పెద్దలు, వృద్ధులు అయిన వీరారెడ్డిగారు చనిపోవడం, అలాగే మా కాంగ్రెసు పార్టీకి చెందిన ఇంద్రారెడ్డిగారు చనిపోవడం చాలా బాధాకరమయిన విషయాలు. వీటన్నిటినీ చూస్తూ వుంటే యివి ప్రకృతి సిద్ధంగా జరుగుతున్నాయా? లేక పోతే ప్రజాస్వామ్యంలో బాధలు వుండటం మూలంగా ప్రజాప్రతినిధులు ఎదుర్కొనవలసి వచ్చిందో తెలియడం లేదు.

వీరారెడ్డిగారి మృతిపట్ల ముఖ్యమంత్రిగారు , అందరు శాసన సభ్యులు చెప్పినట్లు 1983-84లో సంక్షోభం వచ్చినప్పుడు వీరారెడ్డిగారు ఇండిపెండెంట్ సభ్యులుగా వుండి తదుపరి, తెలుగుదేశం పార్టీలోకి వచ్చి ప్రభుత్వాన్ని సంక్షోభంనుంచి గట్టెక్కించడానికి కృషిచేయడం జరిగిన మాట వాస్తవం . మరి 1994-95లో కూడా ఈ సంక్షోభం వచ్చింది. మరి సంక్షోభంలో రామారావుగారిని రక్షించలేక పోయారు. మరి అప్పుడు అనుభవం చాలక పోయిందా? ఏమయిందో అర్థం కావడంలేదు. ఏది ఏమైనా రాయలసీమ జిల్లాకు, రాష్ట్రానికి, పేద ప్రజలకు, వెనుకబడిన రాయల సీమకు చేసిన సేవలు పేర్కొనదగినవి. ఆయన అందరికీ ఆదర్శ ప్రాయుడైన వ్యక్తి. మాలాంటి రాయల సీమ జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులందరికీ అనుసరణీయుడైన నాయకుడు. అటువంటి నాయకులు ఈ రోజు ఈ సభలో లేకపోవడం , మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం . వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ , ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ(మాడుగుల) :- అధ్యక్షా, ఈరోజు గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని నేను సమర్థిస్తున్నాను. వీరారెడ్డిగారు 1983 నుంచీ వున్నారు. ఆయన, నేనూ శాసన సభ్యులుగా చాలా సన్నిహిత సంబంధం కలిగి వున్నాము. 1984లో ప్రజాస్వామ్యంలో తెలుగుదేశం పార్టీ వచ్చినప్పటి నుంచి ఆయన ఎంతో బాధ్యతాయుతమైన వ్యకిగా వుండేవారు. ఆయనను మరచిపోలేము. ఆయన చాలా మంచి నాయకుడు. ఆయన 76 సంవత్సరాల వయస్కుడు. ఇంత వయసులో కూడా చాలా ఓపికగా వున్నారు అనేవారం. ఇంత వయసు కలిగినప్పటికీ ఆయన పని చేయడంలో చాలా ఓపిక చూపేవారు. అందులో అందరికీ ఆదర్శ ప్రాయుడు. ఆయన మార్కెట్ శాఖకు మంత్రిగా వున్నప్పుడు,నేను కూడా అంతకు ముందు ఆ శాఖకు మంత్రిగా వున్నాను కనుక ఆయన కనపడితే పశువులు బాగున్నాయా అని అడిగేవాడిని . ఆయన బాగున్నాయనేవారు. ఆయన పట్టుదల, కార్యదీక్ష అంచెలంచెలుగా పెరిగి , కష్టసుఖాలు బాగా తెలిసిన వ్యక్తిగా , చక్కటి పనిమంతుడుగా ఎదిగేరని చెప్పాలి. ఆయన చేసిన పనులు యింకా ఏవయినా యింకా పూర్తికానట్లయితే వాటిని పూర్తి చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు తెలిపారు. ఆయన చేసిన పనులు మధ్యలో వున్నట్లయితే వాటిని ఆగిపోకుండా చేయాలని కోరుతున్నాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇటువంటి బాధాకరమైన విషయాలను ఎక్కువగా మాట్లాడలేనని తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- మేడమ్ స్పీకర్, వీరారెడ్డిగారి మృతి పట్ల ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరస్తున్నాను. వీరారెడ్డిగారు 1983 లో శాసన సభ్యులుగా, ఇండిపెండెంటు అభ్యర్థిగా ఎన్నిక అయ్యారు. ఆరోజున నేను తెలుగు దేశం పార్టీ తరఫున శాసన సభ్యునిగా ఎన్నికయ్యాను. మొట్టమొదటిసారిగా వారితోటి పరిచయం కలిగింది. 1984లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు జరిగిన ప్రయత్నాలలో కలుసుకొనే అవకాశం కలిగింది. ఆరోజు నుంచి మొన్నటి వరకు ఒక స్నేహితుడుగా, ఒక మంచి ప్రజా నాయకుడిగా, తన నియోజక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా రాష్ట్రంలో వుండే పలు సమస్యల పట్ల సమయానుకూలంగా స్పందించేవారు. చేపట్టిన ప్రతి పనినీ ఆయన పట్టుదలతో చేసే వారు.

ఉ.10.00

నీతివంతమైనటువంటి రాజకీయాన్ని ఆయన అనుసరించడం ,ఇవి వారియొక్క ప్రత్యేకతలు. ఆయన, తన నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వ్యవసాయ సాగుకు కావలసినటువంటి నీటిని సమకుర్చుకోవాలని, రైతాంగాన్ని ఆదుకోవాలనే దృక్పథంతోటి అనేక రకాలైన పథకాలను తయారు చేయించి అమలు చేయడానికి కృషి చేసినటువంటి గొప్ప వ్యక్తి. శ్రీ వీరారెడ్డిగారు మిగిలి పోయినటువంటి పథకాలను కూడా అమలు చేయించుకోవాలని ప్రభుత్వం దగ్గర శాంక్షన్ చేయించుకోవాలని నిత్యం కూడా తాపత్రయంతోటి, పట్టుదలతోటి పని చేసినటువంటి వ్యక్తి. ఒక మంచి వ్యక్తిని కోల్పోవ డమే కాకుండా మంచి సహచరుడిని కోల్పోయినటువంటి పరిస్థితి. అటువంటి వ్యక్తి మనలో లేనందుకు చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియచేస్తున్నాను.

మేడమ్ స్పీకర్: శ్రీ బిజివేముల వీరారెడ్డిగారు కడప జిల్లా బద్వేల్ నియోజక వర్గమునకు 1967 నుండి 1978, 1983 నుండి 1989, 1994 నుండి 1999 మరియు 1999 నుండి 2000 సంవత్సరములలో శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు వ్యవసాయ శాఖా మంత్రిగా పశు సంవర్ధక శాఖా మంత్రిగా మరియు మార్కెటింగ్ శాఖా మంత్రిగా పనిచేశారు. 1923 వ సంవత్సరంలో రైతు కుటుంబంలో జన్మించిన శ్రీ వీరారెడ్డిగారు 1959వ సంవత్సరంలో చెన్నకేశం పల్లె గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.1962లో డి.సి.ఎం .ఎస్. డైరక్టరుగా మరియు 1964లో సెంట్రల్ బ్యాంక్ డైరక్టరుగా పనిచేశారు. వృత్తి రిత్యా రాజకీయ నాయకుడైన శ్రీ వీరారెడ్డి ప్రవృత్తి రీత్యా విద్యాదాత. బద్వేల్‌లో జూనియర్ కళాశాల, డిగ్రీ మరియు బి.ఇడి. కళాశాలలను నెలకొల్పారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికై ఎంతో కృషి చేశారు.

వీరు గుండెనొప్పితో 2000, డిసెంబరు 25వ తేదీన మరణించారు. వీరి వయస్సు 78 సంవత్సరములు. వీరి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక సానుభూతిని తెలియచేస్తున్నాను. Now the question is:

> "That this House places on record its deep sense of sorrow at the demise of Sri Bijivemula Veera Reddy, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted *nem con* all Members standing

**3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ పిడతల విజయ కుమార్ రెడ్డి మృతిపట్ల సంతాపము.**

SRI N.CHANDRABABU NAIDU: Madam Speaker, I rise to move:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Pidathala Vijayakumar Reddy, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

MADAM SPEAKER: Motion moved.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, పిడతల విజయకుమారరెడ్డిగారు డిసెంబరు 23వ తారీఖున శనివారం ఉదయం 9 గంటలకు ఆకస్మికంగా గుండెపోటుతో గిద్దలూరులో చనిపోవడం జరిగింది. ఆయన మరణించే నాటికి వయస్సు 47 సంవత్సరాలు. ఆయనకు ఎప్పుడు కూడా ఎలాంటి హెల్తు ప్రాబ్లమ్స్ లేవు. ఇటీవల సి.డి.ఆర్. హాస్పటల్ నుంచి డాక్టర్సును పిలిపించి ఎంఎల్ఏలు అందరిని పరిక్ష చేసినప్పుడు ఆయనకు ఎలాంటి అనారోగ్యం కూడా లేదు. అలాంటి వ్యక్తి గిద్దలూరులో ఆర్.అండ్ బి అతిథి గృహం సమీపంలో హైవే ప్రాజెక్టు అధికారులు నిర్మించినటువంటి ఇంజనీరింగ్ బిల్డింగ్ ప్రారంభించడం కోసం అక్కడికి వెళ్లి ఇనాగరేషన్ చేయడం జరిగింది. అక్కడ పూజ చేసినవెంటనే కొబ్బరికాయ కొడుతూ అక్కడే కొలాప్సు అయిపోయి చనిపోవడం జరిగింది. నేను ఆఫీసులో ఉన్నప్పుడు హార్టు ఎటాక్ వచ్చిందని నాకు మెసేజ్ పంపించారు. వెంటనే డాక్టర్సు కాని లేకుంటే హెలీకాప్టర్ పంపిస్తే పేషెంట్‌ను హైద్రాబాదుకు షిఫ్టు చేస్తామని చెప్పడం జరిగింది. నేను వెంటనే పంపించాలని ఆలోచిస్తూ అందరికి ఫోను చేస్తావుంటే మళ్లీ అర్ధ గంటలో ఫోనుచేసి వారు అక్కడికక్కడే మరణించారు, ఇకలేరని చెప్పడం జరిగింది. విధి ఎంతబలీయమైనది అంటే ఏ మాత్రం కూడా అనారోగ్యం లేకుండా చాలా ఆరోగ్యంగా ఉండి ఒకేసారి కొలాప్సు అయిపోవడం అక్కడికక్కడే మరణించడం చాలా బాధాకరం అని మీకు తెలియచేసుకుంటున్నాను. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. నేను చూశాను, వారి కుమార్తె చాలా ఇంటల్‌జెంట్. శ్రీ విజయకుమారరెడ్డిగారు ఒక మంచి కుటుంబం నుంచి వచ్చినటువంటి వ్యక్తి అని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. శ్రీ పిడతల రంగారెడ్డిగారి గురించి ఈ రోజుల్లో తెలియని వ్యక్తి ఎవరు ఉండరు. శ్రీ విజయకుమారరెడ్డిగారి తండ్రి కూడా హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోయారు. వాళ్ల బ్రదర్ ఒక యాక్సిడెంటులో చనిపోయారు. ఈయన కూడా పిన్న వయస్సులోనే చనిపోవడం జరిగింది. ఆ విధంగా ఆ కుటుంబంలో చాలా బాధాకరమైన పరిస్థితి అని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఒక యువకుడుగా ఉండి చైతన్యంతో ముందుకు పోతూ క్రియాశీలక నాయకుడుగా అంతే ముందుకు వచ్చారు. ఆయనకు ఉజ్వల భవిష్యత్తు వుందని మేము అందరం అనుకున్నాము. ఆయన ఎం బి.ఎ . చేశారు. ఎం .బి.ఎ. చేసిన తరువాత ఆంధ్రాబ్యాంకులో 3 సంవత్సరాలు ఆఫీసరుగా పనిచేశారు. తరువాత ఉద్యోగానికి రాజినామాచేసి ఇంటి దగ్గరే వుంటే 1994లో ఎంఎల్‌ఏగా పోటీ చేయమంటే నాకు రాజకీయలు అవసరంలేదని చెప్పి పోటీ చేయడానికి నిరాకరించారు. ఆయన నిరాకరించిన తరువాత వేరే వ్యక్తికి మేము టిక్కెట్ ఇవ్వడం జరిగింది. ఆ 5 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు చూసిన తరువాత ఈ నియోజక వర్గంలో ముఠాలు ఉన్నాయి బాగా వెనుకబడిపోయింది, ఈ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో నేను రాజకీయాలలోకి వస్తాను అన్నప్పుడు 1999లో టిక్కెట్టు ఇచ్చాము. టిక్కెట్టు ఇచ్చినప్పుడే గెలుస్తాడని అనుకున్నాము, ఆ విధంగానే గెలవడం జరిగింది. గెలిచిన తరువాత మనిషిని నేను చూసినప్పుడు ఈయన గ్రామాల్లో తిరుగుతాడా అని అనుకున్నాను. ఈయొక్క వెనుకబడిన నియోజకవర్గంలో పనిచేయగల్గుతాడా అని అనుకుంటే రాత్రి పగలు తిరిగాడు, తిరగడమే కాకుండా గ్రామ, గ్రామం తిరిగి చాలా తక్కువ కాలంలో త్రాగు నీటి సమస్యను పరిష్కారం చేశాడు. ఆ నియోజకవర్గంలో పవర్, త్రాగునీరు, రోడ్ల విషయం పరిష్కారం చేశాడని మీకు తెలియచేసుకుంటున్నాను. నేను అయితే ఒక్కొకసారి ఈయన పని చేయలేడని అనుకున్నప్పుడు కూడా పార్టీ కార్యక్రమాలు చాలా ఇచ్చే వాడిని, అబ్జర్వర్‌గా పంపించినా గవర్నమెంటు పని చెప్పినా , ఏ పని చెప్పినప్పినప్పటికి చాలా సిన్సియర్‌గా పనిచేశాడు. ఒక మంచి నాయకుడు, సిన్సియర్ కార్యకర్త అని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఆయన చనిపోయే ముందు నన్ను ఒకసారి కలిశారు. మీరు బాగా పనిచేస్తున్నారు,ప్రజల్లో మంచి

పేరు వస్తోంది, మీరు ఇంకా బాగా పనిచేయండి మంచి పేరు తెచ్చుకోమని నేను అంటే తప్పకుండా చేస్తానని చెప్పి వెళ్లారు. నన్ను ముఖ్యమంత్రిగారు ప్రోత్సహిస్తున్నారని చెప్పి ఈ విషయం ఆయన భార్యకు చెప్పారు. ముఖ్యమంత్రిగారు నాకు ప్రజల్లో మంచి పేరు వుందని చెప్పారు కాబట్టి నేను ఇంకా కష్టపడి రాత్రి పగలు పని చేయాలి. ఆ విధంగా ఈ ప్రభుత్వానికి ఈ నియోజకవర్గానికి మంచి పేరు రావాలి. కుటుంబానికి కూడా మంచి పేరు రావాలని భార్యకు చెప్పడం జరిగింది.
ఉ 10.10

నేను ఆయన సతీమణితో మాట్లాడినప్పుడు చాలా స్పష్టంగా చెప్పిందిఏమంటే ఆయన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా, తిండి గురించి కూడా పట్టించుకోకుండా రాత్రిబగళ్లు తిరిగేవారని, ఆవిధంగా ఆయన కొంత స్ట్రెయిన్కూడా అయ్యారని తెలిపింది. ఆ విధంగా కష్టపడి రాత్రింబగళ్లు పనిచేసి వెనుకబడిన తన నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గంగా తయారు చేయాలని కష్టపడ్డారు. అంతేగాక తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం యొక్క సిద్ధాంతాలను పూర్తిగా కాపాడిన వ్యక్తి ఆయన. అంత చిన్న వయసులో అలాంటి క్వాలిఫికేషన్స్ను కలిగివుండడం చాలా అరుదు. ఆ విధంగా ఆయన నిరంతరం పనిచేశారు. ఆదర్శ భావాలతో ముందుకుపోయారు. ఎప్పుడు నా దగ్గరకు వచ్చినా నేను వాచ్ చేసేవాడిని ఆయన నాకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా సమస్యలను నా దృష్టికి తీసుకురావడం చేసేవారు. ఒకవేళ నియోజకవర్గానికి సంబంధించి ఆర్థిక ఇబ్బందులుంటే మీరు ఆలోచించండి, ప్రయారిటీ మీద చేయండి నేను ఏమాత్రం మీమీద ఒత్తిడి తీసుకురానని చాలా సందర్భాలలో చెప్పేవారు.కన్స్ట్రక్టివ్ ఆలోచనలతో ఆయన ముందుకుపోయారు. ఆయన యువతరానికి ఆదర్శంగా పని చేశారు. ఆవిధంగా వారు పనిచేస్తూ ముందుకుపోతూ ఎన్నో కార్యక్రమాలను చేయడం జరిగింది. ఇంతకుముందు చాలామంది మాట్లాడారు. ఎవరైతే పూర్తిగా టర్మ్ పూర్తికాకముందే మధ్యలో చనిపోయారన్నప్పుడు, వారి నియోజక వర్గ సమస్యలను, వారు చేపట్టిన పనులను కంప్లీట్ చేసుకుంటూ వచ్చాము. ఆ విధంగా అటు వీరారెడ్డిగారు కాని, ఇటు విజయకుమార్ రెడ్డిగారు కాని ఏసమస్యల సాధన కోసం పోరాడారో, ఏ బడుగు బలహీన వర్గాల వారి కోసం పోరాడారో, వారి యొక్క విలువలతో , వారియొక్క స్ఫూర్తితో మనందరం పనిచేయవలసిన అవసరం ఉంది . ఆ విధంగా రెండు నియోజకవర్గాలలో వారు లేని లోటు తీరనిది. అయినప్పటికీ, ప్రభుత్వం ఉంది, మనందరమూ ఉన్నాము. అందరి సహకారంతో ఆ నియోజక వర్గాలలోని ప్రజల భావాలను కాని సమస్యలను కాని, పరిష్కరించగలనని తెలియచేస్తూ , విజయకుమార్రెడ్డిగారి ఆత్మశాంతికి మనస్ఫూర్తిగా భగవంతున్ని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబసభ్యులకు నా హృదయపూర్వక సంతాపాన్ని, సానుభూతిని తెలియచేసుకుంటున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, పిడతల విజయకుమార్ రెడ్డిగారి మరణం పట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తూ , ఈ సందర్భంలో విజయకుమార్రెడ్డిగారు లేని లోటు ఎంతైనా ఉందని, ఈ సభలో చెప్పవలసిన అవసరం ఉంది. ఆయనతో నాకు 1974 నుండి సన్నిహిత సంబంధాలున్నాయి. ఆంధ్రా యూనివర్సిటీలో నేను లా కాలేజిలో చదువుకునేటప్పుడు ఆయన ఎంబిఏ చదువుతూఇద్దరం కలిసి ఒకే హాస్టల్లో ఉండేవాళ్లము. ఆయన విద్యార్థి దశలో ఉన్నప్పుడు వారి తండ్రిగారైన పిడతల రంగారెడ్డిగారు ఆనాటి రాష్ట్రప్రభుత్వంలో ఆర్థికశాఖామంత్రిగా చాలా ప్రధానమైన వ్యక్తిగా ఉండేవారు. ఎవరి కుటుంబంలోని వారైనా మంత్రులుగా ఉన్నప్పుడు, వారి కుటుంబసభ్యులు సామాన్యంగా అధికార దర్పాన్ని ప్రదర్శించడం జరుగుతుంది.కాని విజయకుమార్ రెడ్డిగారు అధికారంలో ఉన్న ఆనాటి ఆర్థికశాఖామంత్రిగారైన వారి తండ్రి గారి అధికార దర్పాన్ని ఏమాత్రం ప్రదర్శించకుండా ఎంతో సామాన్యమైన జీవితాన్ని గడపాలనుకున్న వ్యక్తి గావిజయకుమార్రెడ్డిగారిని నేను గుర్తు చేసుకుంటున్నాను. విజయకుమార్రెడ్డిగారు గత సంవత్సరం డిసెంబర్ 23వ తేదిన చనిపోయారని పేపర్లో చదివి చాలా బాధపడ్డాను. విజయకుమార్ రెడ్డిగారు గిద్దలూరు నియోజక వర్గం నుండి శాసనసభ్యునిగా ఎన్నికైన విషయం అందరికీ తెలిసిందే. గతంలో ఎన్నో సందర్భాలలో తనకు రాజకీయాలలోకి రావాలని కాని , వచ్చి అధికారాన్ని అనుభవించాలని కాని ఆయన ఏనాడు ఆశించలేదు. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంలో చెప్పినట్లుగా 1976-77లో ఎమ్బిఏ పూర్తి చేసిన తరువాత ఆంధ్రాబ్యాంకులో ఆఫీసర్గా మూడు సంవత్సరాలు పని చేసిన తరువాత , దానికి రాజీనామా చేసి,

తన స్వంత వ్యాపారాలను చూసుకుంటూ కర్నూలులో నివాసం ఉండేవారు. అప్పుడు మేము హైద్రాబాదు నుండి నెల్లూరుకు ప్రయాణం చేసేటప్పుడు కర్నూలులో దిగి అక్కడ ఆయన ఆతిథ్యం స్వీకరించేవాళ్లము. ఆ విధంగా కలిసినప్పుడు పాత సంగతులగురించి మాట్లాడుకునేవాళ్లము. అటువంటి వ్యక్తి 1999లో జరిగిన ఎన్నికలలో రాజకీయాలలోకి రావడం నేను కూడా శాసనసభ్యునిగా ఎన్నికై అందరం కలిసి శాసనసభ్యులుగా పనిచేయబోతున్నామని అనుకోవడం జరిగింది. కాని మధ్యలో ఉపద్రవం జరిగి వారు మా మధ్య లేకుండా పోవడం ఊహించలేని విషయం . వారు తమ నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోకుండా కొనసాగిస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించడం చాలా సంతోషదాయకం . ఆయన ఆకస్మికంగా చనిపోవడం చాలా బాధాకరమైన విషయం . ఆయన నియోజకవర్గం కోస్తా తీరంలో ఉన్నప్పటికి వెనుకబడిన ప్రకాశం జిల్లాలోని మరియు రాయలసీమ జిల్లాలతో ముడిపడిన ప్రాంతం . ఎంతో అభివృద్ధి చెందవలసిన ఆ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని అనుకుంటున్న తరుణంలో ఆయన మృతి తీరని లోటు. ఈ సంధర్భంగా ఆయన కుటుంబసభ్యులకు మనోబలాన్ని, ఆత్మస్థైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించి, వారి ఆత్మకు శాంతిని ప్రసాదించాలని కోరుకుంటూ , వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. హరిబాబుః అధ్యక్షా, పిడతల విజయకుమార్ రెడ్డిగారు అకస్మాత్తుగా మరణించటం చాలా దురదృష్టకరమైన విషయం . వారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎమ్‌బిఎ విద్యార్థిగా ఉన్నప్పటి నుంచి నాకు బాగా తెలుసు. నేను ఇంజనీరింగు కాలేజీలో, అలాగే ఆనం రామనారాయణరెడ్డిగారు లా కాలేజీలో చదువుకుంటూ ఉండేవాళ్లము. మళ్లీ మేము 1999 ఎన్నికలలో శాసనసభ్యులుగా కలిసి పనిచేయటం చాలా సంతోషకరమైన విషయం . వారి తండ్రిగారు రాజకీయంగా చాలా ప్రాభవం కలిగిన వ్యక్తి అయినప్పటికీ, ఆయన ఆనాడు విద్యార్థిగా ఉన్నప్పుడు రాజకీయ అధికారాన్ని దర్పాన్ని ప్రదర్శించకుండా సామాన్య విద్యార్థిగానే తన చదువులను కొనసాగించారు.

ఉ 10.20

**ఒ**క సామాన్య విద్యార్థిగా తన యొక్క చదువును కొనసాగిస్తూ, తాను ఒక రాజకీయ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ ఆ విషయాన్ని మిగతా వారికి తెలియనీయకుండా అత్యంత సాధారణ జీవితాన్ని గడిపిన వ్యక్తి శ్రీ పిడతల విజయకుమార్‌రెడ్డిగారు. అటువంటి మంచి వ్యక్తి రాజకీయాల్లోకి వస్తారని నేను ఆ రోజుల్లో వూహించ నప్పటికీ, ఆయన రాజకీయల్లోకి వచ్చి శాసనసభ్యునిగా గెలిచి, తన విధ్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తూ అసువులు బాయటం చాలా బాధాకరమైన విషయం . అటువంటి మంచి వ్యక్తిని మనం కోల్పోవడం చాలా దురదృష్టకరమైన విషయం . ఇటువంటి పరిస్థితుల్లో మా భారతీయ జనతా పార్టీ తరపున వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

جناب سید سجاد-وجے کمار ریڈی صاحب کے انتقال پر آج چیف منسٹر صاحب نے جو تعزیتی تحریک پیش کئے ہیں میں اور
ہماری پارٹی مجلس اتحادالمسلمین ان کے سوگ میں اوران کے افراد خاندان کے غم میں برابر کے شریک ہیں -

**శ్రీ సున్నం రాజయ్యః** అధ్యక్షా, రాజకీయ చరిత్ర కలిగిన శ్రీ పిడతల రంగారెడ్డిగారి కుమారుడు శ్రీ పిడతల విజయకుమార్‌రెడ్డిగారు గుండెపోటుతో చనిపోయిన విషయం పట్ల మా సిపిఐ(ఎం) పార్టీ తరపున వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవం తున్ని ప్రార్థిస్తున్నాము. శ్రీ పిడతల విజయకుమార్‌రెడ్డిగారు చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించడం చాలా దురదృష్టకరం . ఎందుకంటే రాజకీయ చరిత్ర

కలిగిన కుటుంబంలో జన్మించి, పట్టుదలతో రాష్ట్ర రాజకీయాల్లో ముఖ్యంగా గిద్దలూరు నియోజకవర్గంలో ఎంతో ఉత్సాహంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఎంతో ఆరోగ్యవంతంగా వుంటూ పని చేసే శ్రీ పిడతల విజయకుమార్‌రెడ్డిగారు చనిపోవడం మన ఆంధ్ర రాష్ట్రానికి, గిద్దలూరు నియోజకవర్గానికి తీరని లోటు . ఈ శాసనసభలో వుండే మన తోటి సభ్యుడు మరణించడం మనకు కూడా తీరని లోటు. కావున మా పార్టీ తరపున తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మా పార్టీ తరపున బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. **ఎస్.అరుణ:** శ్రీ పిడతల రంగారెడ్డి కుమారుడు, గిద్దలూరు శాసనసభ్యులైన శ్రీ పిడతల విజయకుమార్‌రెడ్డిగారి అకాల మరణం మాఅందరికి కూడా తీరని దుఃఖాన్ని కలిగించింది. యువకుడైన శ్రీ విజయకుమార్‌రెడ్డిగారు హఠాత్మరణం చెందారని తెలిసి మేమందరమూ చాలా బాధ పడ్డాం . వారి కుటుంబంతో మాకు గత ఇరవై సంవత్సరాలుగా సంబంధాలున్నాయి. వారి సతీమణి సాయికల్పన, ఆమె తండ్రిగారైన కుమారస్వామిరెడ్డిగారు, మేము ఇరుగుపొరుగు వాళ్లుగా వుండే వాళ్లం . సాయికల్పనను విజయకుమార్‌రెడ్డిగారికి ఇచ్చి పెళ్లి చేసే విషయంలో కుమారస్వామిరెడ్డిగారు చాలా ఆలోచించారు. అపార రాజకీయ చరిత్ర కలిగిన పిడతల రంగారెడ్డి కుమారుడు, ఎంతో మంచి భవిష్యత్తు వున్న వ్యక్తి, చాలా మంచి వారు, మంచి మనస్తత్వం వున్నటువంటి విజయకుమార్‌రెడ్డి గారితో సాయికల్పన పెళ్లి చేయాలని మేమంతా మాట్లాడుకుని ఆరోజు వారి పెళ్లి చేయడం జరిగింది. అదేవిధంగా సాయికల్పన కూడా అందరితో కలిసిమెలసి వుండడం, వారి కుటుంబం కూడా చాలా మంచిగా వుండడం మేము చూశాం . అయితే అనుకోని విధంగా ఆయన తండ్రిగారు, అన్నగారు మరణించడం, 1994లో రాజకీయాలకు దూరం కావడం , ఆయన పినతండ్రిగారికి రాజకీయాల్లో సహాయం చేయడం జరిగింది. కుటుంబ బాధ్యతలు కూడా విజయకుమార్‌రెడ్డిగారి మీద పడడం జరిగింది. కాని కొన్ని కారణాల వల్ల వారి పినతండ్రిగారు నియోజకవర్గ ప్రజలకు సమర్థవంతమైన పాలనను అందించలేకపోవడం వల్ల నియోజకవర్గ ప్రజలందరూ కూడా విజయకుమార్‌రెడ్డిగారే తమకు కావాలని కోరుకోవడం జరిగింది. యువకుడు, నిస్వార్థపరుడు, శాంతమూర్తి అయిన విజయకుమార్‌రెడ్డిని రాజకీయాల్లోకి రావాలని గౌరవ ముఖ్యమంత్రిగారు కోరడం జరిగింది. ఆవిధంగా ముఖ్యమంత్రిగారు కోరగానే తప్పకుండా మీ పార్టీలో చేరుతానని మాట ఇచ్చి విజయకుమార్‌రెడ్డి కష్టపడి ఎన్నికల్లో గెలవడం జరిగింది. గెలిచినప్పటి నుంచీ గిద్దలూరు నియోజకవర్గ పేద ప్రజానీకాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లడానికి ఆయన అవిరళ కృషి చేశారు. నియోజకవర్గంలో వుండకుండా వేరే చోట వుంటే ప్రజలకు మెరుగైన సేవలందించడానికి వీలుకాదని ఎవరో అంటే ఆయన తన నివాసాన్ని గిద్దలూరు లోనే ఏర్పాటు చేసుకోవడం మనమందరమూ చెప్పుకోవలసిన విషయం .

మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ చెబుతుంటారు. రాజకీయాలు ఎలక్షన్స్ వరకే, ఆ తర్వాత ప్రజలందరినీ సమానంగా చూడాలని చెబుతుంటారు. ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటను పాటిస్తూ, విజయకుమార్‌రెడ్డిగారు తన రాజకీయ సేవలను అన్ని వర్గాల వారికి, పార్టీలకు, అన్ని కులమతాల వారికి అందించడం మనం చూశాం . ఎప్పుడు కూడా ఆయన తన ఆరోగ్యానికి ప్రాధాన్యతను ఇవ్వలేదు. ఆయన మావద్దకు వచ్చి, నా గ్రామాలకు మంచి డాక్టర్సను, హాస్పిటల్స్‌ను ఇవ్వమని అడిగేవారు. ఇంత కష్టపడుతున్నారు, మీరు ఆరోగ్యం గురించి పట్టించుకోవడం లేదని సాయికల్పన చెబుతోందని మేమంటే, అమ్మా, నా ఆరోగ్యం గురించి పట్టించుకునేకంటే ముందు నా గ్రామాలకు మంచి డాక్టర్స్, హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేసుకోవాలనేవారు. అటువంటి మంచి నాయకుడు మనకు ఇక లేరు. తన గ్రామాలకు కేవలం పధ్నాలుగు మాసాల్లోనే మంచి నీటి వసతిని కల్పించి ఆయన మంచి పేరు తెచ్చుకున్నారు. మా పర్యటన సందర్భంలో కూడా ఆయన చేసిన పనులను చూడడం జరిగింది. చాలా మంచి పనులు చేశారని అక్కడి ప్రజలు చెప్పారు. చెప్పిన మాటను నిలబెట్టుకుని, ప్రజాసేవ లోనే ఆయన వీరమరణం పొందిన విషయం మనకందరికీ తెలుసు . అలాంటి ఉత్తమ నాయకుడు స్వర్గస్తులు కావడం పట్ల మేమంతా చాలా బాధపడ్డాం . శోకార్తులైన వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ, వారి ఆశయసిద్ధి కోసం కుటుంబ సభ్యులు పాటుపడేలా భగవంతుడు వారికి మనోబలాన్ని

చేకూర్చాలని కోరుకుంటూ, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ పి. పుల్లారావు:** అధ్యక్షా, శ్రీ పిడతల విజయకుమార్‌రెడ్డిగారి మృతిపట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఈరోజు విజయకుమార్‌రెడ్డిగారు మన మధ్యన లేకపోవడం తీరని లోటు. ప్రముఖ రాజకీయ కుటుంబం నుంచి వచ్చి, అతి కొద్ది సమయంలోనే ఒక మంచి శాసనసభ్యునిగా, గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో వుంటూ, నియోజకవర్గంలో ఎంతో కాలంగా అపరిష్కృతంగా వున్న సమస్యలను పరిష్కారం చేస్తూ, నియోజకవర్గం యొక్క అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ , పార్టీలో ఒక మంచి శాసనసభ్యునిగా గౌరవ ముఖ్యమంత్రిగారి మన్ననలు పొందారు విజయకుమార్‌రెడ్డిగారు. ఎంబిఏ వరకు చదువుకుని ఆంధ్రాబ్యాంకులో ఆఫీసర్‌గా పనిచేస్తూ, ఆ తర్వాత రాజకీయాల్లోకి ప్రత్యక్షంగా వచ్చి, ఒక మంచి శాసనసభ్యునిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. ఆయన కొత్తగా వచ్చినప్పటికీ, నాకు అతి కొద్ది సమయంలోనే ఒక మంచి స్నేహితుడయ్యారు. ఈనాడు విజయకుమార్‌రెడ్డిగారు లేకపోవడం గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు. శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**SMT. R. SHOBHA**: Madam Speaker, I fully support the Condolence Motion moved by Hon'ble Chief Minister. I express my deep sense of sorrow at the demise of Sri P. Vijayakumar Reddy, the Hon'bleMember of this Legislative Assembly from Giddalur Constituency in Prakasham district. I was shocked to hear the bitter news of his sudden collapse due to cardiac arrest on 23rd December evening. He was a very good natured person.
ఉ. 10.30

He used to help his colleagues and also he earned a good name in his Constituency in a short span of time. He used to stay opposite to my quarters and he was an Executive Member of the Telugu Desam Legislature Party. We used to come to Assembly by 7.00 a.m. in the morning. In fact, we shared a number of vistas with regard to his Constituency matters as well as the Constituency matters pertaining to mine. His mother-in-law's place is also near Madanapalle town and they are also very close to me. He was like an elder brother to me and he used to give a lot of encouragement to me to talk during the last Session. Madam Speaker, the Telugu Desam Party has lost a good leader and a committed worker and particularly, the people of his Constituency have lost heavily. I pray to Almighty to rest his soul in peace as well as shower. His choicest blessings and give strength and courage to the members of the bereaved family. I express my heartfelt sympathy to the members of the bereaved family and also wish Mrs.Sai Kalpana victory with great majority in the coming elections. Thank you.

డా.ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి: అధ్యక్షా, 47 సంవత్సరాల వయస్సు ఉన్న పిడతల విజయకుమార్ రెడ్డిగారి గురించి ఈ విధంగా సంతాప తీర్మానంలో మాట్లాడుతానని అనుకోలేదు. వారితో సన్నిహితంగా లేకపోయినా, నా నియోజక వర్గం, రాయలసీమ, కర్నూలు నియోజక వర్గాల వారితో ఎక్కువ సంబంధాలు ఉంటాయి. వారి విషయాలు మాకు తెలుస్తూ ఉంటాయి. జాతస్య మరణం ధృవం అంటే పుట్టిన ప్రతి వాడికి మరణం తప్పదని తెలుసు. కాని ఈ అకాల మరణాన్ని కాలజ్ఞానం కాని, శాస్త్రవేత్తలు కాని నిర్వచించలేకపోయారు. మంచివాళ్లు గొప్ప వ్యక్తులు తొందరగా చనిపోతారు. అంటే చాలా తక్కువ కాలం ఈ భూమి మీద ఉండి, చెప్పే విషయాలు చెప్పి మరణిస్తూ ఉంటారు. అదే విధంగా విజయకుమార్ రెడ్డిగారు చిన్న వయస్సులోనే మంచి ఆరోగ్యంతో ఉండి, చక్కగా ఎమ్.బి.ఎ. చదువుకొని , తన మిషన్ ఫుల్‌ఫిల్ కాకుండానే చనిపోవడం చాలా విచారకరం . విజయకుమార్ రెడ్డిగారు చేయవలసిన కార్యక్రమాలు మొదలుపెట్టకుండానే చిన్న వయస్సులోనే చనిపోవడం అనేది చాలా దురదృష్టకరం . ఆ విధంగా చాలామంది గొప్ప వ్యక్తులు చాలా చిన్న వయస్సులోనే చనిపోవడం జరిగింది. వారిలో బుద్ధుడు,

శంకరాచార్యులు, వివేకానందుడు ఉన్నారు. పునరపి జననం , పునరపి మరణం అంటారు. ఈ కాల చక్రంలో పుట్టడం, చనిపోవడం అనేది చాలా మామూలుగా జరిగేది. మంచి వాళ్లను ఎక్కువ కాలం భూమి మీద ఉంచి మంచి పనులు చేయించాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ, కుటుంబానికి మంచి జరగాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గద్దె బాబురావుః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు పి. విజయకుమార్ రెడ్డిగారి మృతిపట్ల సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. విజయకుమార్ రెడ్డిగారు గిద్దలూరు శాసనసభ్యులుగా ఉంటూ, ఆయన ప్రజాస్వామ్యంలో ఉంటూ, తెల్లవారేసరికి ఉ.7.30గంటలకు ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ప్రారంభించడానికి వెళ్లి కొబ్బరికాయ కొట్టిన తరువాత గుండెపోటుతో కుప్పకూలి పోవడం జరిగింది. ఆయన బాగా చదువుకున్న వ్యక్తి. ఆయన పెద్ద రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అయినప్పటికి, అతని తండ్రి పేరు చెప్పుకోకుండా ఉండి, చాలా సింపుల్‌గా ఉన్న వ్యక్తి . ప్రజా సేవ చేస్తూ, తన నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్లడం జరిగింది. ఆయన నాతో బాగా స్నేహంగా ఉండే వారు. బాధ్యతల నిర్వహణ కోసం వారం రోజులపాటు విజయనగరంలో ఉండడం జరిగింది. ఆ విధంగా మా మధ్య స్నేహం బాగా ఏర్పడింది. ఆయన ఫ్రాక్షన్ రాజకీయాలకు, వర్గ రాజకీయాలకు విడిగా ఉంటూ, తన నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకుని పనిచేసిన వ్యక్తి. తన నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలని కలలు కన్న మాట వాస్తవము. ఆయన నియోజక వర్గ ప్రజలకు తీరని లోటు అప్పచెప్పడం జరిగింది. అలాంటి వ్యక్తి కేవలం చిన్న వయస్సులోనే చనిపోవడమనేది చాలా విచారించదగ్గ విషయం . అయితే, వారికి ఇద్దరు పిల్లలు. వారిలో ఒకరు కంప్యూటర్ ఇంజనీరింగ్ చదువుతున్నారు. ఆయన చనిపోవడానికి మూడు రోజుల తరువాత వారి అమ్మాయి పుట్టిన రోజు ఉంటే, ఆరోజున తాను ఉంటానని చెప్పి, ఆమెను రమ్మని విజయకుమార్ రెడ్డిగారు అన్న విషయం వారి అమ్మాయి తమ తల్లితో చెప్పి ఏడుస్తూ ఉంటే చాలా హృదయ విదారకంగా ఉంది. వారి భార్య కల్పన , వారి ఆశయాలను, ఆదర్శాలను తీర్చిదిద్దడానికి భగవంతుడు ఆమెను ఆశీర్వదించాలని కోరుకుంటూ, పిల్లల భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు (మధిర)ః మేడమ్ స్పీకర్, ఈనాడు గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన పిడతల విజయకుమార్ రెడ్డిగారి మరణం పట్ల సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, విజయకుమార్ రెడ్డి గారి మరణం కేవలం గిద్దలూరు ప్రజలనే దిగ్భ్రాంతిని కలిగించడమే కాక, వారితో కొద్దికాలం పరిచయం ఉన్న శాసనసభ్యులకు, మిత్రులకు కూడా దిగ్భ్రాంతిని కలిగించిన మాట వాస్తవము. అతనితో సంవత్సర కాలం నుంచి బాగా మిత్రుత్వం ఏర్పడింది. అది చాలా ఆత్మీయతతో కూడుకున్నది. విజయకుమార్ రెడ్డిగారితో ఈ పదహారు మాసాలుగా ఉన్న పరిచయాన్ని మననం చేసుకుంటూ, అతనిలో మంచి మిత్రుడిని నిరంతరం చూడగలమని తెలియచేస్తున్నాను.
ఉ. 10.40

శ్రీ పి . విజయకుమార్‌రెడ్డిగారి మరణవార్త విన్న వెంటనే గిద్దలూరు ప్రాంతానికి వెళ్లడం జరిగింది . ఆ ప్రాంత ప్రజలు అశ్రునయనాలతో నివాళులు అర్పించడం చూడడం జరిగింది . శోకతప్త హృదయాలతో ప్రజలు అక్కడ శ్రీ విజయకుమార్‌రెడ్డిగారి నివాసం ముందు చేసిన రోదన చూస్తే ఇంత తక్కువ కాలంలో ఆ ప్రాంత ప్రజలయొక్క విశ్వాసం చూరగొన్నారని ఆ సందర్భంలో కన్పించిందని గుర్తు చేస్తున్నాను . ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో కృ షిచేశారు . మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అన్న విశ్వాసం ప్రజలలో కలిగిన సమయంలో విజయకుమార్ రెడ్డిగారి మరణ వార్త ఆ ప్రాంతానికి తీవ్ర విఘాతం గా పరిణమించింది . వారు అనతికాలంలో ప్రజల విశ్వాసాన్ని పెంపొందించుకోగలిగారు . శ్రీ విజయకుమార్‌రెడ్డిగారు ఆ ప్రాంత ప్రజలయొక్క సమస్యలను పరిష్కారం చేస్తారని విశ్వాసంతో వున్నారు అని మనకు అర్థం అవుతోంది . కాబట్టి, శ్రీ విజయకుమార్‌రెడ్డి గారి మరణం ఆ ప్రాంతానికి

తీరని లోటు . ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపాన్ని , సానుభూతిని తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ డి.వి.బాలవర్ధన్‌రావు(గన్నవరం) :- శ్రీ విజయకుమార్ రెడ్డి గారి మరణం పట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను . శ్రీ విజయకుమార్‌రెడ్డిగారి మరణం ఊహించనటువంటిది -- ఈ విధంగా సంతాప తీర్మానం మీద మాట్లాడవలసి వస్తుంది అని అనుకోలేదు .ముఖ్యంగా ఆయన ఎరితో ఆరోగ్యంగా వుండేవారు . క్రీడల్లో ఎంతో ఆసక్తిగా వుండేవారు . స్వయంగా ఆటలు ఆడేవారు . గత శాసనసభ సమావేశాల సందర్భంగా ఆటలలో పాల్గొని ఎన్నో బహుమతులు పొందారు . గత సంవత్సరం సమావేశాల్లో ఆయన నేను ప్రక్క ప్రక్క సీట్లలో కూర్చున్నాము . ఎస్‌ఎల్‌సి కమిటిలో కూడా వారు నేను మెంబర్సుగా వున్నాము . వారి నియోజకవర్గ అభివృద్ది విషయంలో వారు ఎంతో కృషి చేశారు . గత బడ్జెట్ సమావేశాల్లో చర్చల్లో పాల్గొన్నారు . పార్టీ తరఫున విజయనగరం జిల్లాలో మునిసిపల్ ఛైర్మన్ ఎన్నికలో మేము ఇరువురము అబ్జర్వర్స్‌గా కలిసి పనిచేయడం జరిగింది . ఎంతో భవిష్యత్తు వున్న శ్రీ విజయకుమార్‌రెడ్డిగారి ఆకస్మిక మరణం ఆ నియోజక వర్గం ప్రజలకే కాకుండా తెలుగుదేశం పార్టీకి , అందరికి కూడా ఎంతో లోటు ఏర్పడింది . వారి ఆత్మకు శాంతి కలుగాలని భగవంతునితో ప్రార్థిస్తున్నాను . వారి కుటుంబ సభ్యులకు మనోస్థైర్యాన్ని ప్రసాధించాలని కోరుకుంటూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ డి . నాగేందర్ :- ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని బలపరుస్తున్నాను . అదేవిధంగా శ్రీ బి . వీరాండ్డిగారి యొక్క సంతాప తీర్మానాన్ని కూడా నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయురారోగ్యాలను ఇవ్వాలని , మనోస్థైర్యం కలిగించాలని భగవంతున్ని వేడుకుంటున్నాను . ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారితో ఒక చిన్న విన్నపము చేయుచున్నాను . గుజరాత్ భూకంపం విషయంలో The Chief Minister was kind enough to release Rs.5 crores towards relief. ముఖ్యమంత్రిగారితో నేను కోరేది ఏమిటంటె, మన శాసనసభ్యులందరితో ఒక బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తే బాగా వుంటుందని నా అభిప్రాయం . వారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాలను సంపూర్ణంగా మా పారీ తరఫున బలపరుస్తున్నాను .

మేడమ్ స్పీకర్ :- ప్రకాశం జిల్లా - గిద్దలూరు నియోజకవర్గానికి శ్రీ విజయకుమార్‌రెడ్డ.గారు 1999 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో శాసనసభ్యుడిగా గెలుపొందారు . వీరు, శాసనసభ్యుడిగా వారి నియోజకవర్గంలో బడుగు వర్గాల ప్రజల అభివృద్ది కొరకు చాలా కృషిచేశారు . శ్రీ విజయకుమార్‌రెడ్డిగారు గిద్దలూరు హైస్కూలు ప్రాజెక్టు వారు నిర్మించిన ఇంజనీరింగు బిల్డింగును ప్రారంభించేందుకు వెళ్లి మరణించారు . వీరు డిసెంబరు 23, 200 1 న మరణించారు . వీరి వయస్సు 47 సంవత్సరాలు . వీరి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక సంతాపం, సానుభూతిని తెలియచేస్తూ, వారి ఆ త్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించాల్సిందిగా గౌరవసభ్యులను కోరుచున్నాను . Now the question is:

" That this House places on record its deep sense of sorrow at the demise of Sri Pidathala Vijayakumar Reddy, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

The motion was adopted nem con all Members standing

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjourned at 10.45 a.m. to meet again at 8.30 a.m. on Friday, the 16th February, 2001.)

****